## మహాకాలుని ప్రేరణ - అతి ముఖ్య సూచన

క్రాంతిధర్మీ సాహిత్యము అనే పేరుతో ప్రసిద్ధి గాంచిన ఈ పుస్తకమాల క్రాంతిదర్శీ ప్రజ్ఞాపురుషుడు పండిత శ్రీరామశర్మఆచార్య గారిద్వారా 1989 నుండి1990 మధ్య కాలములో తమ మహాప్రయాణమునకు ఒక సంవత్సరము ముందు ఒక ప్రవాహముగా సృజించబడినది. ఇరవై చిన్న చిన్న పుస్తకములుగా వున్న ఈ సాహిత్యము గురించి మన ఆరాధ్య పరమపూజ్య గురుదేవులు (పండిత శ్రీరామశర్మఆచార్యగారు) ఇలా వివరించారు – " ఇవి నా విచారక్రాంతి యొక్క బీజములు. ఇవి కొద్దిగా అయినా సరే విస్తరింపబడితే మనుష్యులను కుదిపివేస్తాయి. సంపూర్ణవిశ్వము యొక్క పటము (MAP) నే మార్చివేస్తాయి". నిజానికి ఈ పుస్తకములలో కేవలము ఆలోచనలే కాదు ఒక మహాక్రాంతి యొక్క జ్వాల లేక మంట వున్నది. యుగపరివర్తన దిశ నిర్ధారింపబడింది.

యుగఋషి తమ జీవితమంతా, జీవించేకళ నుండి నిగూఢ ఆధ్యాత్మిక విషయములు మరియు సమాజనిర్మాణము నుండి వైజ్ఞానిక–ఆధ్యాత్మిక ప్రధానమైన సమగ్ర సాహిత్యము ఏదయితే వ్రాస్తూవచ్చారో దానిని మొత్తము త్రాసులో ఒక తక్కెడలో పెట్టి రెండవ వైపు సూత్రప్రాయముగా వ్రాయబడిన ఈ పుస్తకములను పెడితే వీని బరువే ఎక్కువ. ఈ అమూల్య సాహిత్యాన్ని ఎవరైనా లాభము వద్దు, నష్టము వద్దు (NO PROFIT-NO LOSS) పద్ధతిన అచ్చుగుద్ది వ్యక్తి వ్యక్తికీ అందచేయమనే నిర్దేశము గాయత్రీపరివార్ యొక్క అధిష్టాత పరమపూజ్య గురుదేవులు స్వయముగా ఇచ్చారు. వీటిని ఎవరైనా ప్రచురణ చేయవచ్చు, ఎవరికైనా పంచవచ్చు. వీటిని ఎంత ఎక్కువమంది వ్యక్తులకు ఏ పాఠకుడు, పరిజనుడు అందచేయగలడో అతను అంత ఎక్కువ పుణ్యాన్ని పొందగలడు.


*Global Head Quarters :* **GAYATRI TEERTH**
*Shanntikunj, Haridwar, Pin- 249411*
*Phones: (01334)2460866, 2461955, 2460309*
*Phones: (01334) 2460866 E-mail :*
*shail@del2vsnl.net.in*
*website : www.gayatripariwar.org, www.awgp.org*



మహాపూర్ణాహుతి పుస్తకమాల - 12


# మనఃస్థితి మారితే పరిస్థితులు మారుతాయి



పండిత శ్రీరామశర్మ ఆచార్య

మనస్సును దురాలోచనలు, దుర్భావనల నుండి రక్షించుకొనుటకు
స్వాధ్యాయ, సత్సంగాలను ఏర్పాటు చేసుకుంటాము

Front Cover Inner Page

మనఃస్థితి మారితే, పరిస్థితులు మారుతాయి

మహాపూర్ణాహుతి పుస్తకమాల – 12

# మనఃస్థితి మారితే, పరిస్థితులు మారుతాయి

హిందీ మూలరచన :
వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ఠ
**పండిత శ్రీరామశర్మఆచార్య**
అనువాదము : **తుంగతుర్తి శ్రీనివాస్**

ముద్రణ
**గాయత్రి చేతనా కేంద్రము**
అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్,
హైదరాబాద్–500018.
ఫోన్స్ : 040–23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

విషయసూచిక


1. యుగధర్మ పరిపాలన అనివార్యము 1

2. బీదవారి ద్వారా ధనిక ఆడంబరము 7

3. మూడు ఉద్యానవనములు ఫలించి ధన్యతనిస్తాయి 13

4. దురుపయోగము ఉండగా లేమి ఎలా తొలగిపోతుంది? 19

5. సాధనములకంటే అధిక ఆవశ్యకములైనవి సద్గుణములే 25

6. ఉదారతను అలవరచుకొని తీరాలి 31

7. మనస్థితి మారితే పరిస్థితులు మారుతాయి 37

8. పరివర్తనకు ఆధారములను వెతకాలి 43


మనఃస్థితి మారితే, పరిస్థితులు మారుతాయి

## క్రాంతిధర్మీ సాహిత్యము -
## యుగసాహిత్యము 21 వ శతాబ్దపు సాహిత్యము

క్రాంతిధర్మీ సాహిత్యము - యుగసాహిత్యము అనే పేరుతో విఖ్యాతి చెందిన ఈ పుస్తకమాల యుగద్రష్ట - యుగసృజేత, ప్రజ్ఞాపురుషుడైన పండితశ్రీరామశర్మఆచార్య ద్వారా 1989-90 మధ్యలో వారి మహాప్రయాణమునకు ఒక సంవత్సరము ముందు ఒకే ప్రవాహము లాగ వ్రాయబడినది. సుమారు 20 చిన్న చిన్న పుస్తకాల యందలి సాహిత్యాన్ని గురించి పూజ్యగురుదేవులైన పండిత శ్రీరామశర్మ ఆచార్యులవారు ఈవిధంగా వివరించారు -'మా ఈ ఆలోచనలు క్రాంతి యొక్క బీజాలు. ఇవి కొంచెమయినప్పటికి ప్రపంచమంతా వ్యాపించి తమ ప్రతిభను చాటుతాయి. ప్రపంచపటా (మ్యాప్)న్నే మార్చివేస్తాయి. ఇప్పటివరకు వ్రాసిన సాహిత్యము యొక్క సారము ఇందులో వున్నది. జీవిత మంతా చేసినదీ ఇందున్నది. జీవితాన్ని మరియు చింతనను మార్చివేసే సూత్రములు ఇందున్నాయి. మా వారసులకు ఇది వీలునామా. ఇప్పటిదాకా వ్రాసిన సాహిత్యమును చదివినా, చదవకపోయినా ఇదిమాత్రము తప్పనిసరిగా చదవాలి. వీటిని చదవకుండా భగవానుని ఈ మిషనుగురించి మీరు అర్థము చేసుకోలేరు. ఇతరులకు వివరించలేరు. ప్రతి కార్యకర్తా నియమంగా దీనిని చదవాలి. జీవితములోకి దింపుకోవాలి, అనగా ఆచరించాలి. ఇది యుగనిర్మాణ యోజనకు చాలా అవసరము. అపుడే వారు రెండవ చరణములోనికి ప్రవేశించగలరు. ఇది ఈ యుగపు గీత. ఒకసారి చదివితే అర్థము

కాదు. వందసార్లు చదవాలి. వందమందిచేత చదివించాలి. మేము వ్రాశామంటే ప్రభావము లేదనుకోవద్దు. అలా జరగనే జరుగదు. అర్జునుని మోహము భగవద్గీతతో పోయింది. మీ మోహము ఈ యుగగీతతో పోతుంది. జీవితమంతటి మా సాహిత్యము ఈ శరీరపు బరువుకంటే చాలా అధికము. మా జీవితమంతా వ్రాసిన సాహిత్యాన్ని తక్కెడలో ఒక ప్రక్కనుంచి రెండవవైపు క్రాంతిధర్మీ సాహిత్యమును వుంచితే దీని బరువే అధికంగా వుంటుంది. మహాకాలుడే స్వయంగా నా వ్రేళ్ళు పట్టుకుని ఈ సాహిత్యాన్ని వ్రాయించాడు. దీనిని తగిన వెలకు అచ్చువేసి ప్రచారము చేయడానికి అందరికి అవకాశము కలదు. కాపీరైటు ఎవరికీ లేదు. నా జ్ఞానశరీరాన్ని, నా క్రాంతిధర్మీసాహిత్య రూపంలో జనులందరివద్దకు చేర్చే ప్రయాసను చేయండి.

**యుగశక్తి గాయత్రి**

**వ్యక్తిత్వ నిర్మాణ మాసపత్రిక**

సం॥ చందా : రూ. 90/- లు    3 సం॥లకు : రూ 250/-లు
10సం॥లకు : రూ. 750/-లు    ఆజీవన చందా: రూ. 1800/-లు

పూర్తి వివరములకు

**గాయత్రి మాత మందిరము మరియు ధ్యానకేంద్రము**

**అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.**

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com



## 1. యుగధర్మ పరిపాలన అనివార్యము

చిన్నపిల్లలకు కుట్టించిన బట్టలు యువకులకి, యువకులకి కుట్టించిన బట్టలు ప్రౌఢులకి పనికిరావు. పెరుగుతున్న వయసుతోపాటు మార్పు అవసరమౌతుంది. తాజాగా ఏరోజు వండిన ఆహారము ఆరోజే తినడము పరిపాటి. అలాగే పిల్లవాడి తరగతి పెరిగేకొద్ది, క్రొత్త పాఠ్యాంశాలు కలిగిన క్రొత్త పుస్తకాలు కొనవల్సివస్తుంది. అంతేకాదు మనం చలికాలంలోనూ, ఎండాకాలంలోనూ వేఱువేఱు రకాల బట్టలు వేసుకుంటాము. మార్పులు జరుగుతున్నప్పుడు దానితో పాటుగా అనుకూలమైన ఏర్పాట్లు చేసుకోవడం కూడా అనివార్యము.

కాలము ఎప్పుడూ ఒకేరకముగా వుండదు. అది మారుతూ ముందుకుసాగిపోతుంది. దానికి అనుకూలమైన క్రొత్త నియమాలు, నిర్ధారణలు చేయవలసిన అవసరము ఎంతైనా వున్నది. ఆదిమకాలంలో మనిషి అసలు బట్టలు వేసుకోకుండానే జీవించేవాడు. మధ్యకాలంలో కేవలము ఒక ధోవతి, ఒక కండువాతో సరిపెట్టుకున్నాడు, అవికూడా కేవలము నేసిన బట్టలుమాత్రమే, కుట్టించినవికాదు. ప్రారంభకాలంలో రాళ్ళతో తయారైన పనిముట్లతోనూ, ఆయుధాలతోనూ కాలము గడిచిపోయేది. మధ్యకాలంలో కూడా ధనుర్బాణములు, డాలు-కత్తి ఇవే యుద్ధములో

ముఖ్య ఆయుధాలుగా వుండేవి. ఇప్పుడు ఆగ్నేయాస్త్రముల సహాయంలేనిదే పని జరుగదు. సమయముతోపాటు పరిస్థితులు మారుతాయి మరియు వాటికి సమాధానములను మనము వెతకవలసి వుంటుంది.

ప్రాచీనకాలంలో వర్ణాశ్రమముల మీద ఆధారపడే దాదాపు అన్ని విభజనలు జరిగాయి. ఇప్పుడు వాటి స్థానములో నూతనవ్యవస్థలు చోటుచేసుకున్నాయి. 200 సంవత్సరములకు పూర్వమే వాడినటువంటి దుస్తుల అస్థిత్వాన్ని ఇప్పుడు అక్కడక్కడ ప్రదర్శనలలో చూస్తాము. మొదటిసారి సైకిలుని తయారుచేసినపుడు ముందుచక్రము చాలా పెద్దదిగా, వెనుక చక్రము చాలా చిన్నదిగా వుండేది. వాటిని యిప్పుడు పురాతన ప్రదర్శనశాలలోమాత్రమే చూడగలము. ఆరోజుల్లో కొడవలి, భూమిని దున్ని పంటపండించటానికి ముఖ్యమైన ఆధారంగా వుండవచ్చునుగానీ, ఈరోజులలో ఇంకా మెరుగైన నాగలిని వాడుతున్నాము. ఈ నాగళ్ళని పశువుల, యంత్రముల సహాయంతో వాడుతున్నాము. కట్టెముక్కలని రాచి మంట పుట్టించడము మధ్యకాలపు అలవాటు. కానీ ఇప్పుడు అగ్గిపెట్టె వాడటం మొదలెట్టాక యెవరూ అంత కష్టపడటానికి ఇష్టపడరు.

వికానక్రమంలో ఇటువంటి మార్పులు సునాయాసంగా చేయబడ్డాయి. ఈ పరివర్తనా క్రమాన్ని



యెవరూ ఆపలేరు. ఎవరైతే పాతపద్ధతులను అనుసరిస్తారో, వారు నష్టపోవడమేకాక హాస్యాస్పదులౌతారు.

నమ్మకములు, ఆలోచనలు, నిర్ధారణలు మరియు కార్యకలాపములు మొదలైనవి కాలంతోపాటు కలిగే మార్పుతో ప్రభావితము కాకుండా వుండవు. వాటినెప్పుడూ కూడా నిర్లక్ష్యము చేయకూడదు. **ధర్మశాస్త్రము కూడా సమయమర్యాదలకి కట్టుబడి వుంటుంది. వాటిలోకూడా ఇప్పుడు కాలానుగుణ్యమైన మార్పులు వస్తున్నాయి.** స్మృతులను మరియు సూత్రగ్రంథాలనుకూడా భిన్న భిన్న ఋషులు ఆనాటి కాలానికనుగుణంగా నూతనవిధానాలతో వ్రాయవల్సిన ఆవశ్యకత ఉందని గ్రహించారు మరియు అటువంటి మార్పులు ప్రజల మన్ననలని అందుకుంటూ వచ్చాయి. ఈ మార్పులు చేర్పులకు సమాజనిర్మాతల పరస్పర వివాదములు, యుద్ధములు కారణము కాదు, అవి మారుతున్న పరిస్థితులని దృష్టిలో వుంచుకుని ధర్మప్రచారమార్గంలో కూడా పెద్దపెద్ద మార్పులు చేర్పులు జరిగాయి.

ప్రాచీనకాలంలో, నేలలో సొరంగాలని త్రవ్వి గుహలని నిర్మించడము జరిగేది. తర్వాత కుటీరములు తయారు చేసుకోవడము సులభంగా తోచినది. తరువాత భూమికి సంబంధించిన కష్టాలని గుర్తించి, తెలివిగా సిమెంటు, ఇనుములని వాడి భవననిర్మాణ ప్రయోగములు

నిరంతరము పెరుగుతూ పోతున్నాయి. ఇంధనమునకై పేడ, కఱ్ఱలను వాడే అలవాటు ఇంతకుముందు వుండేది, కానీ అవి కావలసినంత లభించక పోవడంతో, ఈనాడు గోబర్‌గ్యాస్, ఖనిజముల సహాయంతో ఇంధనమును తయారుచేసి పనిపూర్తిచేసుకుంటున్నాడు. ఎక్కడైతే అవి యెక్కువగా లభిస్తాయో, అక్కడ విద్యుత్తుతో ఇంధనమును తయారుచేస్తున్నాడు. ఖనిజనూనె(క్రూడాయిల్) కూడా ఎటువంటి అవసరమైనా తీరుస్తుంది. ఇప్పుడైతే సూర్యకిరణములతో ఇంధనము తయారవుతోంది. ఈ పరివర్తనలలో ఆవశ్యకతలకు అనురూపంగా అవసరమైన ఆవిష్కారములు జరుగుతాయి అనేది సార్ధకము అవుతుంది.

సమయము వెనుకకు తిరుగదు, అది నిరంతరము ముందుకే నడుస్తుంది. దానితోపాటు మన నమ్మకములలో, ఆచరణలలో పరివర్తన జరుగుతూవుంటుంది. ఈవిధంగా కాలక్రమేణా మారిన పద్ధతులను అనుసరించకుండా ఎవరైతే పాతపద్ధతులనే ఆచరిస్తూవుంటారో, వారు ఎప్పటికి ఊయి వలె మార్పులు లేకుండా వుండిపోతారు. అటువంటి దురహంకారులు విద్యుత్తుని వాడటానికి, పంపునీరు త్రాగటానికి సంకోచిస్తారు. వీరు గుహలని తయారుచేసి అందులోనే నివసించాలని పట్టుబడతారు కూడా. ఎందుకంటే పూర్వీకులు యీ పద్ధతిని సులభమని తలచారుకాబట్టి.



ఒకప్పుడు మట్టి పలకలపై వ్రాతపని జరిగేది. తరువాత చర్మము, భోజపత్రము, తాడిపత్రములను వాడారు. కొన్నిరోజులు చేతితో తయారుచేసిన కాగితములను వాడేవారు, ఇప్పుడు సర్వత్రా మిల్లులో తయారైన కాగితమును మాత్రమే వాడటము చూడవచ్చును. చేతితో గ్రంథముల ప్రతులు వ్రాయడము చాలారోజులు వాడుకలోవుండేది. కానీ ఇప్పుడు సులభంగా చౌకగా వస్తున్న ముద్రణాయంత్రాలను వదలటానికి ఎవరూ తయారుగా లేరు. పూర్వకాలంలో రైళ్ళు, మోటార్లు లాంటి వాహనాల అవసరము వుండేదికాదు. అవి లేకుండా ఈరోజులలో రవాణా, ప్రయాణములు జరుగవు. తపాలావిధానముద్వారా ఉత్తరములను బట్వాడా చేసే వ్యవస్థ వచ్చిన తర్వాత గుఱ్ఱములపై దూరప్రాంతములకి సందేశములను పంపించే వ్యవస్థ ఒకవిధంగా సమాప్తమైపోయింది.

పరివర్తనతో కూడిన క్రొత్త దిశని వికసింపజేయ వలసిన అవసరము అనివార్యమైనది. ఎందుకంటే దీనిని స్వీకరించటానికి ఎవరూ కూడా వెనకడుగు వేయరు. ఇప్పుడు పొరపాటున కూడా గడియారమును వాడము అని తిరస్కరించే వారున్నారా? యుగధర్మమును గుర్తించి, పాటించుటలో వెనకడుగు వేయవద్దని సమయము అందరినీ నిర్దేశిస్తున్నది. నీతినిష్ఠలు మరియు సమాజనిష్ఠలు శాశ్వతములు కావచ్చును కానీ రీతి-రివాజులు,

క్రియాకలాపములు, ఉపకరణములు మొదలైనవాటి విషయంలో ప్రచలనలు అనుశాననాలను, పురాతనపద్ధతులను పాటించేవారిని 'భక్తులు' - అని చెప్పవచ్చును, వీరు ఏది ఎలా వుండాలో అలా వుంటేనే ధర్మము పాటించబడుతుందని చెబుతారు. అది పురాతన కాలమునుండి వస్తున్న ఆచారము. అందులో మార్పులు చేర్పులు గురించి ఆలోచించకూడదు. అలా చేయడము అధర్మమేకాక పాపము అని కూడా చెబుతారు.

మంచివికానీ, చెడువికానీ మన పూర్వీకుల పద్ధతులను వంశప్రతిష్ఠకి ఒక చిహ్నముగా అనుకొని దానిని మొండిగా నమ్మడము జరుగవచ్చు. కానీ అది తెలివిగలవారి లక్షణము కాదు. మానవుడు ప్రగతిశీల స్వభావము కలిగినవాడు. ఎప్పుడూ అలాగే వుంటాడు. మనిషి సృష్టి మొదలైనప్పటినుండి అనేక మార్పులమధ్య పయనించి ఈనాటి ఈ స్థితికి చేరుకున్నాడు. ఈ క్రమము ఇకముందుకూడా కొనసాగుతుంది. పూర్వీకుల కోసము, వారి ప్రతిష్ఠకోసము మనిషి మొండిగా మారకుండా వుండటము ఎవరికీ, ఏవిధమైన హితకారి కాదు. యుగధర్మమును పాటించి మనిషి ముందుకు నడిచాడు మరియు అలాగే మున్ముందుకూడా తయారుగావుంటాడు. ఇది సమయముయొక్క పిలుపు, దీనిని ఎవరూ తిరస్కరించలేరు.



## 2. బీదవారి ద్వారా ధనిక ఆడంబరము

ఒక రోముపట్టణ దార్శనికునకు భారతదేశ మహిమను చూడాలని కోరిక కలిగింది. సమయము, ధనమును వెచ్చించి అంత దూరంనుండి వచ్చి, ఇక్కడ బసచేసి దేశమంతా తిరిగాడు. కానీ నిరాశతో వెనుకకు మరలాడు. అతని మిత్రులు రోములో కలసి, కారణమేమిటని అడుగగా 'భారతదేశంలో యెక్కడైతే బీదవారు యెక్కువగా వున్నారో, అక్కడకూడా తాము ధనికులమనే కృత్రిమ ప్రదర్శన వున్నది' అని చెప్పాడు. అలాంటి మాటలే ఒకసారి జపాన్ ప్రభుత్వ అధికారబృందముకూడా తెలిపింది. భారతయాత్ర తరువాత వారు ఇలా తెలియజేశారు, ఇక్కడ ధనిక వాతావరణము వున్నది, కానీ దాని నీడలో వెనుకబడిన, ఎందుకూ కొరగాని ప్రజలు వున్నారు అని.

ఈ విధమైన విడంబన❀ ఎలా యేర్పడినది? అనే ప్రశ్న తలెత్తవచ్చు. ధనవంతులలో కనిపించే దుర్గుణాలన్నీ ప్రజలందరిలోనూ కనిపిస్తాయి, కానీ ప్రగతిశీలుర వద్ద కనిపించే సద్గుణాల కొరత చాలా వున్నది. ఈ లేమి వున్నప్పుడు బీదరికమే కాదు, చదువురానితనము, అశుభ్రము, సోమరితనము లాంటి ఎన్నో వెనుకబడిన గుణాలు వెన్నంటే వుంటాయి. అవి బాహ్య

---

❀ విడంబన : అనుసరించుట, విస్తరించుట, కూడనిది చేయుట. ఉదాహరణకు రక్షకుడు భక్షకుడగుట.

సంపదయొక్క ఆసరాతో దూరం కావు. భూమిలో సహజంగా మొలకెత్తే గుణము లేకపోతే, విత్తనము నాటిన వానికి నీరు పోసేవాడికి, కాపలాకాసేవాడికీ ఎవరికికూడా సరైన ఫలితము దక్కదు.

**మానవుడికి నిజమైన సంపద అతని వ్యక్తిత్వమే.** అది జీవించివుంటే కనుక పంటలు, ఉద్యానవనముల్లాగా అది అతనికి సంతృప్తిని మరియు ఇతరుల మనస్సును ఉల్లాసమును కలుగజేసే సంపదలను విరివిగా ఉత్పన్నము చేయగలదు కానీ బండమీద పచ్చగడ్డి ఎలా మొలుస్తుంది? వ్యక్తిత్వమును అంత సులభంగా నిర్మించలేము. అది చుట్టుప్రక్కల వాతావరణంలో నుంచి తనకొరకు ప్రాణవాయువుని పీల్చుకుంటుంది. విషపూరితమైన చోట ఊపిరి పీల్చుకోవడమే కష్టము. ఇక దీర్ఘాయుష్షును పొందడమనేది ఎలా కుదురుతుంది?

దీర్ఘకాలము ఇలా దుర్బలతలకు లోనైనవారిని, మెల్లమెల్లగా అనేక రకముల రోగములు పట్టిపీడిస్తాయి. అంటువ్యాధులు ఒకరినుండి ఒకరికి వ్యాపించి ఆరోగ్యవంతులను కూడ సుడిగాలిలాగా తమతో తీసుకునిపోతాయి. దీర్ఘకాల బానిసత్వము, అవాంఛనీయమైన మూఢనమ్మకాలు, చెడు నడవడికలు కూడా అలాంటివే. వీటికి ఎవరూ అడ్డుపడకపోయి నట్లయితే అవి మన సమాజమును గుల్లగా మార్చకుండా వదలవు.

దేశ దారిద్ర్యము ప్రఖ్యాతి చెందినదే. నిరక్షరాశ్యత,



మురికి మరియు దురలవాట్లు దాగేవి కావు. ఈ స్థితిలో కాస్త లోతుగా అర్థము చేసుకొనవలసిన విషయమేమిటంటే, భారతదేశంలో ఈ ధనిక ప్రదర్శన ఎందుకు జరుగుతోంది? ఇక్కడ ధనికులతో కలసివుంటూ ప్రముఖముగా చలామణీ అవుతున్న వారి చెడు రూపాన్ని ప్రత్యేకించి చూడాలి. అలాగే దీని అపవాదము కూడా చూడాలి. సంపన్నత అవాంఛనీయతలను సృష్టించదు. దానిని సరిగా వుపయోగించగలిగినవారు తమకి, ఇతరులకి కూడా లాభాన్ని తెచ్చే పనులనే చేయగలరు. కానీ సాధారణంగా అలా జరుగదు.

మన దేశంలో బద్ధకము, అనవసర ఖర్చులుచేయుట అనేవి గొప్పదనానికి గుర్తులు. ఒక దుర్వ్యసనముల దండుకూడా వాటితోపాటు వుంటుంది. మన దేశములో కష్టపడటమనేది దౌర్భాగ్యమునకు గుర్తింపుగా భావిస్తున్నారు. రాజులు, సామంతులు, జమీందారులు, ధనవంతులు, సాధువులు మరియు పీఠాధిపతుల స్థాయిలో ఉన్నవారు శ్రమించడము అంటే అవమానంగా తలుస్తున్నారు. వారు తమ శారీరక సేవలకుకూడా దగ్గరున్నవారిపై ఆధారపడతారు. అమ్మాయిలను కూడా ఎక్కడకు పెళ్ళిచేసి పంపితే అక్కడ ఆమె పట్టెమంచం దిగకుండా రాజ్య మేలగలగాలి. ఎవరికి రోజంతా పనిచేసే అవసరము వుంటుందో వారిని నీచులుగా అంచనావేస్తారు. రోజంతా కష్టపడి పనిచేసే నీతిమంతులని, మంచివారిని కూడా చిన్నచూపుచూస్తారు. అసలు

పనిచేయనవసరం లేనటువంటివారిని గొప్పవారుగా, ధనవంతులుగా పరిగణిస్తారు. ఇటువంటి సోమరితనము, అవినీతి యొక్క వేళ్ళు ఎక్కడ పాతుకొనిపోతాయో అక్కడవి సిగ్గులేని-తీగ ('బేషరమ్-బేల్') లాగ తొలగించటానికి వీలుకాని పరిస్థితి ఏర్పడుతోంది.

ధనికులతో కలసిపోయిన అపవ్యయము అనేది ఒక పెద్ద రోగము. దీని సహాయంతో ఎవరినైనా ధనవంతులను భ్రమలో పడేయవచ్చు. అలంకరణ, నగలు, సౌకర్యములు, మత్తుమందుల లాంటి దుర్వ్యసనములు ధనవంతుల గుర్తింపుగా చలామణి అవుతున్నాయి. వివాహ సమయములో ఈ ఆడంబరాలపిచ్చి బాగా తలకెక్కుతుంది. అవసరమైన వస్తువులనికూడా అమ్మి తమ హోదాని చూపించు కోవాలనే తాపత్రయపడతారు. పెళ్ళికుమార్తె, పెళ్ళికుమారుడి అలంకరణ రాజకుమారి, రాజకుమారులకి ఏమాత్రము తీసిపోకూడదు. విందులు, ఊరేగింపులు చూసి ఎవరికీకూడా వీరికి రోజు తినడానికి సరైన అన్నానికికూడా చాలా కష్టపడవలసి వస్తుంది అనే అనుమానము అసలురాదు. వీరికి నిధులు, నిక్షేపాలు ఎక్కడైనా ఉచితంగా దొరికాయేమో అని అనిపిస్తుంది.

సగటు భారతీయుడికి రోజులో కొన్ని గంటలుమాత్రమే పని దొరుకుతుంది. మిగతా సమయము తచ్చట్లాడటము, నోరుజారటము, అనవసర చర్చలతో గడిపేస్తారు. ఒకవేళ ఈ



సమయమును కఠోరపరిశ్రమ కొరకు వినియోగించితే ఉత్సాహము, ఉల్లాసభరితమైన పరిస్థితులలో ఉండగలిగే సాధనాలను సమకూర్చుకోవచ్చు. వ్యవసాయంలో మునిగితేలిన మనిషి తలచుకుంటే తన సుమారు జీవితఅర్ధభాగానికి సరిపడే ఖాళీ సమయాన్ని కుటీరపరిశ్రమలకు వెచ్చించవచ్చు మరియు ఇంకొక జీవనోపాధికి అవకాశమును కల్పించుకోవచ్చుకూడా.

ఎవరికైతే ఆర్థిక ఇబ్బందులు లేవో, వారు మిగిలిన సమయాన్ని విద్యాభ్యాస అభివృద్ధికి, మురికి స్థానములో స్వచ్ఛతను నింపటానికి వినియోగించవచ్చు. కుటుంబసభ్యులతో కలసిమెలసి వుండి వారిని సభ్యసజ్జనుల వలె తీర్చిదిద్దివచ్చు. ఆరోగ్యరక్షణ, ఉద్యోగావకాశములను కల్పించడము, కళలను అభివృద్ధి చేసుకోవడము, విద్యావ్యాప్తి లాంటి యెన్నో పనులు చేసుకోవచ్చు. ఇందుకు కావలసిన ఉత్సాహము ఉప్పొంగితే ఈరోజులతో పోలిస్తే రేపు అధిక సంపన్నులుగా, శిక్షితులుగా, సభ్యతతో మరియు ప్రతిభాశాలురుగా మారకపోవటానికి కారణమేమీ కనిపించదు.

అనవసర ఖర్చులు ఆపగలిగితే, కుండ అడుగున పడిన చిల్లుని పూడ్చినట్లుగా నీళ్ళు నిండుగా వుంటాయి మరియు దాహంతో మరణించే దుస్థితి నుండి కాపాడుకొనగలుగుతాము. అయినప్పటికి సమయముతో, శ్రమను జోడింపలేని దౌర్భాగ్యమును ఏమనాలి? గొప్పవాళ్ళమనిపించుకోవాలనే పిశాచ

ఉన్మాదము తలకెక్కి దిగటం లేదు. మూర్ఛితస్థితినుండి లేచి నిలబడి, ముందుకు సాగుదామని, లభ్యమైనటువంటి సామర్థ్యములను సదుపయోగము చేద్దామనే ఉత్సాహము ఎవ్వరికీ కలగడం లేదు. ఇటువంటి మనస్తత్వమున్నప్పుడు దారిద్ర్యము, నిరక్షరాస్యతలు వదలిపోవు. ప్రగతికి ఇంకా అనేక ఆధారాలు వున్నాయి. కానీ ఈ వెనుకబడిన గుణాలు, చేష్టలు, స్వభావములు మన శరీరంలో ఒక భాగముగా వున్నప్పుడు ప్రగతిని ఎలా హస్తగతము చేసుకుంటాము?

అందరూ మంచి ఉత్సాహభరితమయిన ప్రగతిదాయకమైన వాతావరణంలో పెరిగే అవకాశము కలిగితే చాలా బాగుంటుంది, లేకపోతే ఎక్కడైతే ఇలాంటి ప్రేరణలు వుంటాయో అక్కడ వాటితో చాలా దగ్గర సంబంధమును ఏర్పరిస్తే బాగుండేది. చుట్టుప్రక్కల ఎక్కడా ఇలాంటి ఉత్సాహము కనిపించకపోతే పూర్వకాలంలోని పురుషార్థములను అర్థము చేసుకుని ప్రతిభావంతులయ్యేందుకు ప్రయత్నము చెయ్యాలి. ఇవి ఇప్పటికీ కీర్తికథల రూపంలో అక్కడక్కడా వున్నాయి. ఇట్టి సాక్ష్యాలు ఇతిహాసములలో తక్కువేమీ లేవు.

ఎవరైతే ఈ వ్యసనములనుండి బయటపడి, ప్రగతి మార్గదిశలో అగ్రగామిగా వుండాలనుకుంటారో, వారు ధనికకిరీటమును ధరించి ఎందుకూ పనికిరాని పరిస్థితుల మధ్య చిక్కుకుని జీవించే మనస్తత్వమును విడనాడాలి.



## 3. మూడు ఉద్యానవనములు ఫలించి ధన్యతనిస్తాయి

**శరీరములోని కణకణము సంపదలతో నిండివున్నది. ఇది మొదటి ఉద్యానవనము.** వాటిని త్రవ్వి బయల్పరచటానికి శ్రమ, సమయములను సరిగ్గా వినియోగించాలి. అభిరుచి, ఉత్కంఠత, మనోయోగము మరియు ఉత్సాహములు శ్రమకి తోడైతే శ్రమించే శక్తి అనేకరెట్లు పెరుగుతుంది. బద్ధకము, నిర్లక్ష్యముతో యెలాగోలా వేతనము లేకపోయినా పనిచేయడ మనేది 'బోడిగుండు కంటే బట్టతల మెరుగు' వంటిది.

సరియైన వ్యవస్థతో సర్వాంగపూర్ణకార్యము చేపడితే ఆ శ్రమకు మూల్యము, స్థాయి పెరుగుతుంది. దీనివలన మస్తిష్కములో తెలివితేటలు, అవగాహన పెరుగుతాయి. వీటి సహాయముతో అలవాటైన మార్గములో ముందుకుపోతే సరియైన ఆలోచనలు, పనులు, లాభమును చేకూరుస్తాయి. సువ్యవస్థ అనునది ఒక ఉచ్చస్తరీయ కళాకౌశలము. అది యే కార్యమునైనా కూడా సర్వాంగసుందరంగా, సరైన అలంకరణలతో కళాత్మకంగా పూర్తిచేస్తుంది. ప్రపంచములోని చాలామంది ప్రగతిశీలురు సువ్యవస్థను ఆధారంగా చేసుకునే ఆశ్చర్యకరమైన వున్నతిని సాధించడము చూడవచ్చును.

ఎవరి ఇంటిలోనూ ఉత్తినే స్వర్ణవర్షము అలవోకగా

కుఱవగా మనము చూడము. ఇతరులపై ఆధారపడే పరాన్నభుక్తులు యెన్నడూ గౌరవప్రదమైన జీవితమును గడిపిన జాడలు లేవు. వంశపారంపర్యంగా ధనప్రాప్తి కలుగవచ్చును, కానీ పరార్జిత ధనము జీర్ణము కాదు. ఎవరు కష్టపడి సంపాదించలేరో వారు దానిని సద్వినియోగపరచలేరు. చిల్లరదొంగతనాలు, సిగ్గులేకుండ, నీచముగా, మోసకారితనముతో ధనమును గడించవచ్చు. కాని ఆ ధనాన్ని ఎవరైనా సద్వినియోగపరచ గలిగారా? ఆహారము జీర్ణముకావటానికి వ్యాయామము చేయవలసివస్తుంది. కష్టార్జితము, నిజాయితీల సహాయముతో ఆర్జించిన ధనము అభివృద్ధి చెందుతుంది. శరీరమును చురుకుగావుంచి, ఉత్సాహము, శ్రమశీలతలకు అలవాటుచేసి, ఒక పద్ధతిగా చూసుకుంటే, దారిద్ర్యము దరిదాపులకి రాదు మరియు ఎవరిముందు తలవంచనవసరము కానీ, అనీతికి పాల్పడవలసిన అవసరము కానీ వుండదు.

**సంపన్నత తరువాతి, రెండవ ఉద్యానవనము చదువుకి(శిక్షకి)** సంబంధించినది. దీనికి బుద్ధి, దూరదృష్టి, ఏకాగ్రత అనే పేర్లు కూడా కలవు. న్యాయవాది, ఇంజినీర్, కళాకారులు, విద్వాంసులను, మనీషిలను చూసినప్పుడు మనకుకూడా వారిలాగ అవకాశము లభించి వుండివుంటే ఎక్కువ ధనము, కీర్తి గడించెడి అవకాశం మనకూ దొరికేది కదా అనిపిస్తుంది కానీ అవి పొందలేకపోవుటకు పరిస్థితులనికానీ, ఎవరో ఒక వ్యక్తినికాని



దూషించడము వ్యర్థము. శిక్ష యొక్క మహత్తును తెలుసుకుని ఉత్సాహము ఉప్పొంగితే భౌతికదృష్టిలో ఉన్నతులుగా తీర్చిదిద్దగలిగే అవసర సదుపాయములు అనాయాసంగా సమకూరుతాయి. ప్రపంచంలో చాలామంది మనీషిలు తమ ప్రతికూల పరిస్థితులని యెదిరించి పోరాడి, తమకు అనుకూలంగా చేసుకోగలిగారు.

ఈ పుస్తక రచయితకు తనతోటి వ్యక్తి గురించి ఒక విషయము తెలుసు. అతను ఒక సంవత్సరముపాటు కారాగార జీవితము గడుపుతూ ఇనుపగుండిగలపై కంకరఱాళ్ళను కలముగా వాడి ఆంగ్లభాషని నేర్చుకొంటూ వుండేవాడు. ఒక పాత వార్తాపత్రిక, పుస్తకముల లేమిని పూర్తిచేసింది. అతని మిత్రులలోనే సంతోషంగా సహాయమందించేవారుకూడా దొరికారు. ఒక సంవత్సరంలో అతను యెంత సఫలీకృతుడైనాడంటే, అది చూసి అందరూకూడా ఆశ్చర్యచకితులయ్యారు. ఇందులో మాయాలేదు, ఇంద్రజాలమూ లేదు. లోపలవున్న ప్రసుప్తస్థితి ఒడలు విరుచుకొని లేచి నిలబడి ఏదోవొకటి చేయాలనే తపనతో అనుప్రాణితమైతే, సరస్వతి అతని ముంగిట నృత్యము చేసేందుకు సిద్ధపడినదని భావించాలి. ఇతర విభూతుల వలె విద్యకూడా మనిషియొక్క ఆంతరికాకర్షణతో అనాయాసంగా ఆకర్షించ బడుతూ వుంటుంది. ప్రపంచములో ప్రగతిశీల మనీషిల ఇతిహాసములు ఈ సందర్భములో ప్రతి అడుగునా

సాక్ష్యమిచ్చేందుకు విరాజమానమైవున్నాయి.

**మూడవ ఉద్యానవనము అంతఃకరణ క్షేత్రానిది.** ఇందులో భావము, సంవేదనలు మానససరోవరము వలె శోభాయమానంగా తరంగితమై గంగా, భాగీరథీ నదుల వలె యెత్తైన అలలతో పొంగిపొరలుతూవుంటుంది. నిష్ఠురత❁ ఒక పెద్ద రాయి వలె వీటి ఉద్గమద్వారాలను మూసివుంచుతుంది. పెల్లుబికే ఈ ఉల్లానముల స్థానములోనే దేవతలు నివాసముంటారు. మహామానవులు వికసిస్తారు మరియు ఋషుల, మనీషీల చేతన నివానముంటుంది. సంకీర్ణస్వార్థపరత్వము యెటువంటి అడ్డంకి అంటే, అది మనిషిని ఉదారస్వభావుడిగా మార్చటానికి, ఉచ్చస్తరీయ సేవా సాధనములకొరకు కావలసిన నిరంతర అజస్ర❁ అవసరముల ఉపలబ్ధులను అణచివేస్తుంది.

మానవుడు దారితప్పిన దేవత. తన తప్పుత్రోవ నుండి విముక్తుడై అత్యంత గొప్పదైన రాజమార్గముపై సదా నడిచే వివేకశీలతను పొందగలిగితే కనుక తాను బయటపడుటయేగాక అనేకులను అనాయాసంగా దాటించగలిగే స్థితిని పొందుతాడు. ఇందుకు విద్వాంసుడు, వస్తాదుగానీ కానవసరంలేదు. కబీరు, రైదాస్, మీరా, శబరి మొదలైనవారు విద్వత్తు లేదా సంపదపైన

---

❁ నిష్ఠురత - హృదయహీనత, కఠోరహృదయము; ❁ అజస్ర - నిరంతర



ఆధారపడి అసంఖ్యాకులకు ఉచ్చస్తరీయ ప్రేరణ నిచ్చే ఉపలబ్ధులను అందించే కీర్తిని సాధించలేదు.

**మానవ శరీరము, మనస్సు, అంతఃకరణములు యెలాంటి గనులంటే ఇష్టమైనపుడల్లా మణిమాణిక్యములను వెలికితీయవచ్చును.** సత్పాత్రులకు బయటనుండి సహాయము కూడా చాలా సులభంగా లభిస్తుంది. మంచి మార్కులతో ఉత్తీర్ణులగు విద్యార్థులకు సహజంగా విద్యావేతనము లభ్య మౌతుంది. కేవలము కుపాత్రులుమాత్రమే అదృష్టముపై, గ్రహనక్షత్రాలపై, ఎదురుగా కనిపించినవారిపై దోషములను ఆరోపిస్తువుంటారు. ముందుకు పయనించేవారిని ఎవరూ ఆపలేరు. గంగానది యొక్క ప్రవాహ సంకల్పము, నదిని సముద్రంలో కలిపేవరకూ మధ్యలో యెక్కడా చెదరదు.

మంచి, చెడు సమయాలలో అప్పుడప్పుడు సహాయము తీసుకునే అవసరము రావచ్చు. కానీ దానివలన ఉపయోగము ఎంతంటే దుఃఖములో వున్న వారిని ఆ కష్టముల నుండి బయటపడేయటానికి ఉదారవంతుల సానుభూతితో ఎంత పొందగలమో అంతే. ఈ సహాయము, జీవితములోని సుదూర గమ్యము చేరటానికీ, మంచి ఫలితాల నివ్వడానికీ, అనుదానముల నివ్వడానికీ పనికిరాదు.

ఈనాటి కనపడని రెండు పెద్ద సమస్యలలో ఒకటి, మనుషులు వేరేవారిమీద ఆధారపడి జీవించడము. ఇతరులను అనుకరించడముమాత్రమే వారికి చేతనౌతుంది. వారు తమ

వివేకమును వుపయోగించి సొంత ఆలోచనలతో సరైనవాటిని గ్రహించి అవసరములేని సరిగాలేనివాటిని వదిలివేసే సాహసము చేయగలగాలి. ఈ పరావలంబనను విడనాడితే కనుక మనిషి తన సార్థకతను తెలిసికొనే ధైర్యమును తనలోనుండి వెలికి తీయగలడు మరియు 'ఒంటరిగా ముందుకు పో' అనే పాట పాడుకుంటూ పైన ఉదహరించిన మూడు క్షేత్రములలో సార్థకత్వమును పొందే సంపదను పొందగలుగుతాడు.

ఈనాడు అన్నిటికన్న పెద్ద, అన్నిటికన్న భయంకర సమస్య ఒక్కటే! మానవీయచేతనయొక్క పరావలంబన, అంతః స్ఫురణ మూర్ఛావస్థలోకి చేరుకొనుట, ఔచిత్యమును అర్థము చేసుకొనకపోవుట, ముళ్ళబాటలోకి పోవుట. రాబోయేకాలంలో ఈ స్థితినుండి విముక్తి పొందాలి. ఉజ్జ్వల భవిష్యత్తుకి కావలసిన అవకాశములన్నీ కూడా ఈ ఆధారంమీదే నిర్మించబడతాయి. రాబోయేరోజులలో ప్రజలు దీనులుగా, హీనులుగా, మలిన మనస్సుతో, ఉద్విగ్న-వికలస్థితిలో వుండటానికి ఒప్పుకోరు. అందరూ ఆత్మావలంబులుగా తయారై యేదో ఒక పురుషార్థమును గ్రహించి, ఓజస్విగా, తేజస్విగా, వర్చస్విగా మారుటలో పూర్తిగా సఫలీకృతులౌతారు. వాతావరణము మనుష్యులను తయారు చేస్తుంది అనే నానుడి ఎందుకూ పనికిరాని ప్రజలకి వర్తిస్తుంది. వాస్తవానికి ఆత్మబలధనమున్నవారు తన సంకల్పశక్తి, ప్రతిభల సహాయంతో తనకు కావలసిన వాతావరణమును తయారు చేసుకొనుటలో సఫలీకృతులగుతారు.



## 4. దురుపయోగము ఉండగా లేమి ఎలా తొలగిపోతుంది?

విభూతులను మంచి లేక చెడు మార్గములలో సంపాదించడము ఒకెత్తు, వాటిని సద్వినియోగపరచడము మరో యెత్తు. సంపదలను గడించేవారు యీ ప్రపంచంలో చాలామంది వుండవచ్చును, కానీ వాటిని సదుపయోగపరిచేవారిని ఎంత వెతికినా వ్రేళ్ళపైనే లెక్కించవచ్చు. దానిని ఒక విడంబనగా చెప్పవచ్చు. అదేమిటంటే సాఫల్యాలను ఆర్జించేవారికి సంపదలను సద్వినియోగపరచుట చేతకాదు. వాటిని సత్ప్రయోజనాలకు వాడలేరు. వారు పురుషార్థమును ఆర్జించే స్థాయికి చేరుకొనేటంత సమర్థులు కాలేరు. ఒకవేళ ప్రతిభ, సదాశయములు ఒకేచోట కేంద్రీకరింపబడుట సాధ్యమైతే ఈ విశ్వము ఎంత సుఖముతో, సమున్నతతో దృష్టిగోచరమయ్యేదో? సదుపయోగము చేయకపోయినప్పటికీ సంపాదించినది వృథా అయిపోయిందని అనుకోవచ్చు సంతోషించవచ్చు, కానీ బాధ ఎక్కడ కలుగుతుందంటే అది సమాజానికి, మానవాళికి కావలసిన సాధనాలకు ఉపయోగపడకపోగా, సరిగ్గా వ్యతిరేక దిశలో అనర్థానికి దారితీసే వస్తువులు కూడబెట్టబడతాయి, దీనినుండి కనీసము మనల్ని మనము కాపాడుకొనగలగాలి.

సమర్థులైనవారే అనాచారములు చేస్తూ,

సమాజహితమునకు వ్యతిరేకపనులు చేపడతారు. సంపన్నులు తమ సంపదలను సమాజమును పీల్చిపిప్పిచేసే పతన, పరాభవ వాతావరణమును తయారుచేయుటకు మాత్రమే వుపయోగిస్తున్నారు. మనము విద్వాంసులుగా, బుద్ధిమంతులుగా యెవరినైతే పరిగణిస్తామో వారే కపటము, వంచన మరియు మాయాజాలముల్లాంటి నీచమైన పనులు చేసే వారిలో ముఖ్యులు. యుద్ధోన్మాదమునకు ప్రేరేపించి, అనేక ప్రమాదాలకు దారితీసే పరిస్థితులకు సత్తాకలవారే అగ్రగణ్యులు. ఇలాంటి నేతలు సఫలతను పొందకపోతే చాలా బాగుండును. విభూతుల రూపములో విషజ్వరము తలకెక్కి చుట్టుకుని ఉన్మాదులని చేసే సఫలతలని యేమనాలి? సగంపిచ్చిపట్టి నట్లుగా వుండే ఈ తెలివిలేని అవస్థలో ప్రజలు అనాచారములను అలవరచుకొంటున్నారు.

ఎందుకూ కొరగాని ప్రజలు ఎవరికీకూడా మంచి చేయలేరు. వారికి తమ జీవనయాత్రయే బహుకఠినమైనది. వారందరు దారిద్ర్యము, దుర్బలత, అశిక్షతల బురదలో పడివుండుటవలన యెవరికీ సహాయము చేయలేరు. వీరికి సేవ, సహాయతలు చేసే అవకాశము రాదు. అయినప్పటికి సంతోషకరమైన విషయమేమిటంటే పైన చెప్పబడిన ప్రమాణాలు లేని సమర్థులలాగా చిన్న నిప్పుకణికను దావానలంగా మార్చి



విశాలమైన పచ్చటి వనాలను దహించే చెడు పనికి మీరు పూనుకోలేరు.

సాహిత్యకారులు, కళాకారులు, ధర్మోపదేశకులు, నేతల ప్రేరేపణలు సామాన్యప్రజల ఆలోచనలని భ్రమలో వేసినంతగా ప్రపంచంలోని నిరక్షరాశ్యులందరూ కలిసినా చేయలేరు. సంపన్నులు, కళాకారులని, సాహిత్యకారులని, బుద్ధిమంతులని తమ ధనబలంతో కొనివేసి, వారిని కీలుబొమ్మలు లాగా ఆడించారు. ఇంతకుముందు వైజ్ఞానికులు స్వతంత్రముగా ఆలోచించి లోకోపయోగమైన సాధనములను కనిపెట్టి వుండవచ్చు, కానీ ఈరోజులలో సాధనాలతోపాటుగా తమని తాము కూడా ఆత్మసమర్పణ చేసుకోవలసివచ్చినది. వారు తమ అన్నదాతలు కోరినవిధంగానే ఆలోచిస్తారు, వారికి కావలసిన వాటినే కనిపెడతారు. తెలివితేటలనేకాక ఎవరి నిజాయితీనైనా కొనగలిగేది, ప్రమాణాలు పాటించని సుసంపన్నులుమాత్రమే. వారు తమ సాధనసంపత్తితో భగవంతునితో, దేవతలతో కూడా ఏమైనా చేయించటానికి వివశులని చేయగలమన్న పిచ్చి ధైర్యముని ప్రదర్శిస్తున్నారు.

సాధనలేమి వలన కష్టాలు పెరుగుతాయనే మాట అర్థమౌతున్నది. కానీ ఈ సత్యాన్ని అత్యంత గంభీరతాపూర్వకంగా ఆలోచిస్తే అది లభించిన తరువాత కూడా వాటిని విపులంగా దురుపయోగము చేసినట్లయితే ప్రమాదాలు ఇంకా

పెరుగుతాయనే విషయము యింకా బాగా అర్థము చేసుకోవాలి. కత్తి లేనప్పుడు, కూరలు తరుగుపనిని ఏదైనా వేరే పరికరముతో పూర్తిచేయవచ్చును, కానీ అదే ఖరీదయిన మెరుస్తున్న చాకుతో ఎవరి కడుపులోనైనా పొడిస్తే లోటు కంటే ఉపలబ్ధి ప్రమాదకారిగా మారుతుంది.

పురాతనకాలంలో సాధనాలు నిశ్చయముగా ఈనాటితో పోలిస్తే చాలా తక్కువగా వుండేవి. వైజ్ఞానికుల క్రొత్త ఆవిష్కరణల పరంపర అప్పటికి యింకా మొదలవలేదు. అయినప్పటికీ ఆరోజులలో అధిక సంతోషము, ప్రసన్నతలను పరస్పర సహాయముతో అనుభవించేవారు. అందుకే ఆ సమయాన్ని సత్యయుగము అని పిలిచేవారు. కలసి పంచుకునే నీతిని అవలంబించినట్లయితే వున్నవాటితోనే పని జరిగి, ఎటువంటి యుద్ధాలు, కష్టములు వుండేవికావు. అలాంటి వాతావరణములో కొరతల అనుభూతి ఎలా కలుగుతుంది? మానవుని వాస్తవిక అవసరములు చాలా స్వల్పము. వాటిని కొన్ని గంటల సాధారణ శ్రమతో సునాయాసముగా పొందవచ్చును. దేని వెనుక దురుపయోగము చేసే స్వార్థచింతన దాగివుంటుందో ఆ తృష్ణయే గందరగోళము చేస్తుంది. ఈ బుద్ధిభ్రాంతిని కనుక విడనాడగలిగితే, జీవించడానికి కావలసినవాటికి లోటు వుండదు, మానవుడు ఇంకా ఎంత అధికంగా సంపాదించగలడంటే ఇతరులకు కూడా సహాయపడగల సమృద్ధి లభిస్తుంది.



అనాచారములు పెరగటానికి కేవలము ఒక్కటే కారణము, అవసరములేని అలంకరణ, విలాసవస్తువులను ఎక్కువగా సేకరించడము. వాటిని పొందుటకై నిరంతర ఆకాంక్ష. అగ్నిలో ఆజ్యములాగ ఈ కోరికల జ్వాల ఇంకా పెరుగుతూనే వుంటుంది. విలాసము, అహంకారముల వ్యామోహములో పడితే, ఎంత సంపాదించినా తక్కువే అవుతుంది. దానితోపాటుగా తనవారి, అవతలవారి హక్కులను ఎంత వీలైతే అంతవరకు తనవిగా చేసుకొనుటలో యేమాత్రము కొదవరాకూడదనే ఉత్సాహమూ పెరుగుతుంది. ఈవిధమైన కోరికలు, కూడబెట్టినవీ రెండూ అధికమౌతాయి, కానీ వాటిని సదుపయోగము ఎలా చేయాలో తెలియదు. ఆలోచనలలో, భావసంవేదనలలో ఉత్కృష్టత లేని కారణంగా సరైన అనియంత్రిత ఉపయోగమే మార్గముగా మిగులుతుంది. కుబేరుని సంపదలు, ఇంద్రుని వైభవంకూడా తన ఆశల లోయను నింపలేవు. ఈ మనఃస్థితిలో సంతోషము, నిద్ర, ఆనందము మరియు ఆహ్లాదములు క్రోసుల దూరంలో వెనుకబడిపోతాయి.

వ్యాధికి కారణము తెలిసినపుడే, దానిని తగ్గించటానికి ప్రయత్నము జరుగుతుంది. ప్రస్తుత సమస్యల రూపురేఖలు అనేకవిధములుగా కనిపించవచ్చును, కానీ మూలకారణము ఒక్కటే కూడబెట్టడము, దుబారాగా దానిని వెదజల్లటము.

ఇటువంటి నీతిని అవలంబించేవారి జీవితము నిరంతరము పరుగులు, ఆయాసములతోనే సరిపోతుంది, కానీ తత్కాల పురుషార్థముల సహాయముతో తనకి హితమైన, ఇతరులకి సహాయపడే పనులు చేయాలనిగానీ, పుణ్యము, పరమార్థము, కీర్తి మరియు సన్మానములను అందుకోవాలనే ఆలోచనా, అవకాశము రాదు.

అపవ్యము చేసేవారు దుర్గుణవంతులవుతారు. సొంత అవసరములను తీర్చుకొనుట కొలదిలోనే, సులభంగా జరిగిపోతుంది. మరి అధిక ఆర్జన ఎందులకు? ఉదారత లేని కారణముగా, లేమిలో వున్నవారికి ఇచ్చే సాహసము కలుగదు. మరి తన అవసరాలు తీర్చుకొన్నపిదప మిగిలినది ఏమౌతుంది? కేవలము ఒకే మార్గము మిగులుతుంది. అది దురుపయోగము. ఈవిధమైన నికృష్టస్థాయి, సంకుంచితస్వార్థములో ఇరుక్కున్నటువంటి, అధిక ఉపార్జితమే జీవనసాఫల్యమని తలచేవారి, పెద్దమనుషులుగా పిలువబడేవారి పద్ధతుల ప్రభావము, సాధారణ ప్రజలపై ఎంతగానో వుంటుంది. వారుకూడా అలాగే అనుకరించాలని తాపత్రయపడతారు. యోగ్యత లేకుండా, కష్టపడకుండా, దుబారాలకోరికని ఆకాశమునకెత్తితే అట్టి వాతావరణములో, అనారాచముల మిడుతలదండు ప్రపంచ పచ్చదనమును పూర్తిగ నాశనము చేస్తుంది.



## 5. సాధనములకంటే అధిక ఆవశ్యకములైనవి సద్గుణములే

ఎక్కడైతే ఆవశ్యకతల, అభావములయొక్క చర్చ జరుగుతుందో అక్కడ సాధనముల అభివృద్ధికి తగిన ప్రయత్నాలు సలహాలు లభించుట పరిపాటి. ఇందులో అనుచితమేమియు లేదు. పెరిగిన సాధనముల సహాయముతో అనేక వుపయోగకరమైన పనులు చేయవచ్చును. అందుకనే ఆప్తజనులు 'వంద చేతులతో సంపాదించాలి' అని ప్రోత్సహిస్తారు. దానితోపాటు 'వెయ్యి చేతులతో ఖర్చుచేయాలి' అనికూడా నిర్దేశించారు. ఇక్కడ దురుపయోగమునకు గాక, సదాశయములతో నిండిన ప్రగతిశీల ప్రయోజనాలకై ఆ సంపదలను వినియోగించుటకు ప్రోత్సహించాలి. అనావశ్యకమైన దానిని ప్రోగుచేయరాదు, దాని పరిణామము సాధారణంగా దుర్వ్యసనముల కోసమే జరిగి, అది ఈర్ష్యను పెంచి ఇతరులనుకూడా అటువంటి అవాంఛనీయ మార్గాన పయనించేందుకు ప్రోత్సహిస్తుంది.

పాదరసము జీర్ణము కాదు. అది శరీరములోని అంగాంగాన్ని చీల్చుకొని బయటికొస్తుంది. అదేవిధంగా అనావశ్యకమైన, కష్టించి సంపాదించని ధనము, క్రూరమనస్తత్వము, దుష్ప్రయోజనాలకై ఖర్చుచేసిన ధనము ఎట్టిపరిస్థితులలోనూ అనర్థములనే కలుగజేస్తుంది. వీటివలన

దుష్పరిణామములే ఎదురవుతాయి. ఆమ్లమును, మండే అగ్నిని, ఎవ్వరూ బట్టలో మూటకట్టలేరు. అలాగే ఉత్పాదనకు కావలసిన ధనముతప్ప, సొంత ఖర్చులకై, సంబరాలకై ధనమును సేకరించరాదు, లేకపోతే అవి కేవలము చెడుపరంపరలకు జన్మనిస్తాయి. ధనికుల సంతానము చాలావరకు సోమరులుగా, పనిలేకుండా మరియు దుర్గుణాలతో కనిపిస్తారు. ఏదైతే కష్టపడి నిజాయితీగా సంపాదించలేదో, ఏదైతే సద్వినియోగపరచక, ఆలోచించకుండా స్వార్థపరతకు కూడబెట్టబడినదో, దానియొక్క అవాంఛనీయ ప్రతిక్రియలు కేవలము కూడబెట్టినవారికే గాక, దానిచే ఏదోరూపంలో ప్రభావితులయ్యేవారిని పతోనోన్ముఖప్రవృత్తుల లోకి త్రోయకవదలదు.

దురుపయోగంవలెనే నిష్క్రియత, నిరుత్సాహములు కూడా అనిష్టకారకములు. బద్ధకస్తులు, నిర్లక్ష్యము కలవారు సాధారణంగా దారిద్ర్యమునే కలిగివుంటారు. ఉత్సాహము లేకపోవడంచేత వారు చదువు (శిక్ష ) నుండి వంచితులౌతున్నారు. సభ్యత యొక్క క్రమశిక్షణను జీవితంలో పాటించని కారణంగా ప్రజలు తీర్చిదిద్దని, వెనుకబడిన స్థితిలో వుండిపోతారు. ఒకవేళ వారి ఈ దోషదుర్గుణములను తగ్గించడమో లేక తొలగించడమో చేయగలిగితే వారి ప్రతిభలో క్రొత్త మెఱుపులు రాగలవు మరియు వీటివలన రాబోయే రోజులలో కరువు, దుఃఖము మరియు



అవమానముల వత్తిడిని సహించవలసివస్తుంది. ఆ దారిద్ర్యము నుండి విముక్తులుకాగలరు.

కేవలము చెప్పటానికైతే ఇలాకూడా చెప్పవచ్చును. అభావగ్రతస్థ పరిస్థితుల కారణంగా మనిషి కష్టాలు భరించవలసి వస్తుంది. గంభీరతాపూర్వకంగా నిరీక్షించి, పరీక్షించిన తర్వాత మరొక విషయము బోధపడుతుంది. వ్యక్తిత్వపు లోతులలోని అవాంఛనీయతల వలన మనిషి ఎందుకూ పనికిరాని పరిస్థితులలో వుండిపోతాడు. కష్టించి పనిచేసేవారు ఎంత సంపాదించినా, వారి అలవాట్లలో మత్తుపదార్థములు, జూదము, తిరుగుబోతుదనము వంటి లక్షణములు కలిసివుంటాయి. సంపాదించినదంతా పోగొట్టుకుంటారు మరియు లేమిని దూషిస్తూ జీవితమును గడుపుతారు. వారి కుటుంబముకూడా ఈ అనౌచిత్య పరిస్థితికి గురై నాశనమైపోతుంది. ఈ విధానము శ్రామికులలోనే గాక, ధనికులలో ఇంకా స్పష్టంగా చూడవచ్చును. దురుపయోగం వారిని దుర్గుణాల పుట్టగా, వ్యసనపరులుగా మారుస్తున్నది. అపవ్యయము జరిగే చోట ఆనందము నిలవదు మరియు దాని ఆధారంగా వుపయోగపడే ప్రగతి కలుగదు. అటువంటి ఆశనుకూడా అపేక్షించరాదు.

మన దేశంలో ధనికుల, విద్వాంసుల, సమర్థుల మరియు కళాకారుల సంఖ్య తక్కువేమీ కాదు. దేశంలో

నిరక్ష్యరాశ్యులు, బీదవారు చాలామంది వున్నప్పటికి, ప్రతిభావంతుల యొక్క చాలా పెద్ద వర్గము కలసి తమ సాధనాలను అన్ని రకముల ప్రగతిశీల కార్యక్రమాలకై వినియోగించినట్లయితే, వాటితోనే అభ్యుదయ, ప్రగతి పూర్ణమైన ఊర్ధ్వగమన వాతావరణము చూసత్తా చూస్తుండగానే తయారవుతుంది. మహాపురుషులను గుర్తించటానికి కేవలము రెండు ముఖ్య ఆధారాలు కలవు. ఒకటి - వారు సమర్థతను ఆర్జించటానికి కఠోర ప్రయత్నము చేశారు. రెండవది - వారు ఆ ఉపలబ్ధులను ఉదారంగా ప్రగతిశీల పక్షము వహించే సత్ప్రయోజనాల కొరకు వినియోగించి వుండాలి. ఈ రెండు అడుగులు వేసిన తర్వాత ఎవరైనా మహామానవుల పంక్తిలో కూర్చునే స్థితికి చేరుకుంటారు. ఇటువంటి వ్యక్తుల సముదాయము ఏ క్షేత్రములలో వుంటుందో అక్కడ సహృదయత, సమర్థత, ప్రగతి శీలతల కొరత వుండదు.

ఉదారత్వము, ప్రామాణికత, పరమార్థపరాయణత - ఈ మూడు ఎటువంటి గుణములంటే వాటిని ఆర్జించి, అభివృద్ధి చేయగలిగితే వ్యక్తి తాను సుఖసంపదలతో తులతూగటమేకాక, తన క్రియాకలాపాలలో పాల్గొనే తన పరివార సభ్యులందరిని కూడా ఉన్నతస్థితికి చేర్చి ముందుకు సాగిపోతాడు.

రాబోయే శతాబ్దాలలో ఉజ్జ్వలభవిష్యత్తును


నిర్మించటానికి, కావలసిన పనులు జరుగటానికి యెట్టి సంపదలను సమకూర్చుకోవాలి? ఏ స్థాయిలో సమృద్ధిని సాధించాలి? ఎటువంటి ప్రణాళికలను, విధివ్యవస్థలను ఏర్పాటు చేయాలి? సమయమున్నప్పుడే ఇటువంటి మంచి చెడులను పరిగణించి తయారుగావుండటము ఉచితము, అవసరము కూడా. కానీ గుర్తుంచుకోవలసిన విషయము ఏమిటంటే ప్రజల మానసిక స్థితి ఇలాగే దిగజారి, వారి దృష్టికోణ గతి, మార్గము, దిశ ఈనాటివలెనే వుంటే మనమాసించిన వాటిని పొందుట శతాబ్దాలలోనే కాదు, సహస్రాబ్దులలోకూడా సంభవము కాదు.

సాధనములు ముఖ్యమైనవే కానీ అవి వ్యక్తిత్వ స్థాయికంటే ముఖ్యమైనవి కావు. బీదదేశ ప్రజలు ఎల్లప్పుడూ పనిలేకుండా, పనిచేయకుండానే వుంటారని కాదు. వీరికేదైనా సాధించాలనే ఉత్సుకత ఉండదనేది కూడా విషయము కాదు. వారి శారీరక సంరచన కూడా ఒకేవిధంగా వుంటుంది. వీరిలో చాలామంది సుశిక్షితులు, సమర్థులు కూడా వుంటారు. అంత మాత్రాన ఎందుకూ కొరగాని పరిస్థితులు వారిని వెంబడించక మానవు. కరువులు, కష్టాలు, విప్లవాలు మరియు సంకటముల వాతావరణము ఎక్కడో అక్కడ నుండి వూడి పడతాయి. వ్యక్తిత్వమును ప్రతిష్ఠాత్మకంగా చేసుకోవటానికి అడ్డొచ్చే అవరోధములే దీనికి కారణములు. ఈ కారణముల వల్లనే వారికి

అభీష్టమైనదానిని సంపాదించలేరు, సృష్టించలేరు. ఉన్న వ్యక్తిత్వమునుకూడా సహజమైన అస్తవ్యస్థత వలన కోల్పోతారు.

సరిగ్గా దీనికి వ్యతిరేక పరిస్థితులనుకూడా చూడవచ్చు. సాధువులు, సజ్జనులు, మంచిగుణములు కలవారు, సేవాపరులు నగణ్యమైన❁ సాధనములతో, మంచి ఆశయాలతో నీతి-మర్యాదలతో నవ్వుతూ-నవ్విస్తూ, వికసిస్తూ-వికసింపజేస్తూ జీవితమును గడిపేస్తారు. అటువంటి పరిస్థితులలో తమనేకాక, వెనుకబడిన వారిని కూడా పైకి తీసుకొచ్చి, ముందుకు నడిపించగల సమర్థులైవుంటారు. ఇటువంటి ఆదర్శవంతుల, వినయసంపన్ను చరిత్రలు ఇప్పటికీ సజీవంగానే వున్నాయి. అట్టి సాధువులు, బ్రాహ్మణులు, వానప్రస్థులు, పరివ్రాజకుల సమూహములు తమ దేశస్థుల స్థాయినిపెంచి అసాధారణమైన ఉన్నతిని కలిగించుటలో ఉత్తీర్ణులగుటయేకాక, ఆ కొద్దిమందే దేశదేశాంతరాలలో ప్రగతిశీలతయొక్క సర్వతోముఖీ సంపన్నతయొక్క సుసంస్కారవంతమైన వాతావరణమును తయారుచేశారు. బీదరికము ఎవరి మార్గములోను అవరోధము కాదు. కేవలము అపాత్రత మాత్రమే వ్యక్తిత్వ నిర్మాణమునకు అడ్డొచ్చి సర్వత్రా మురికిని వ్యాపింపజేసి పతనపరాభవముల వాతావరణమును తయారుచేస్తూవుంటుంది.

---

❁ నగణ్యమైన : అతి స్వల్పమైన



## 6. ఉదారతను అలవరచుకొని తీరాలి

శరీరము ఎంత సుందరముగా, అలంకరణలతో కూడిన దైనప్పటికి, దాని ప్రతిష్ఠ, ఉపయోగము కేవలము అందులో జీవచేతన వున్నప్పుడు మాత్రమే. ప్రాణము కోల్పోయిన తరువాత అంతవరకూ ప్రేమవొలకబోసిన వారందరూ కూడా ఆ శరీరమును పంపివేయడానికి సన్నాహాలు మొదలెడతారు. మంచితనము యొక్క కాంతి, ఉపయోగము, ఆవశ్యకతలు ఎన్ని వున్ననూ దానితోపాటు వినమ్రతతోకూడిన ప్రాణచేతన సునిశ్చితముగా ఎప్పుడు సమావేశమై వుంటుందో, అప్పుడే అది శ్రేష్ఠమైన స్థాయిలో అంగీకరించబడుతుంది.

సంపదలతో అవసరమైన సౌకర్యములను, సాధనములు లభించవచ్చు లేదా పెంచుకోవచ్చు. కానీ వాటిని కనుక సదుపయోగము చేయకపోతే అవి రెండంచుల కత్తివలె తయారౌతాయి. అవి రక్షణకు పనికొస్తాయి, ఇతరులను చంపుటకూ వుపకరిస్తాయి. గడచినరోజుల తప్పిదమేమిటంటే కేవలము సంపదలనే పొగిడేవారు. సంపదల సహాయముతో వ్యక్తియొక్క ప్రతిభ, ప్రతిష్ఠ పెరుగ వచ్చునికూడా చెప్పబడేది. ఈ అభిప్రాయము ఆదినుండి అంతమువరకు మిథ్యలతో నిండివున్నది. ఒకవేళ ఇలాగే జరిగివుంటే ధనము, సంపన్నుల ద్వారా లోకకళ్యాణమునకు శ్రేష్ఠమైన ప్రయత్నాలు జరిగి ఉండేవి మరియు వెనుకబాటుతనము రూపురేఖలు లేకుండా

నమసిపోయేది. ఒకవేళ సామాన్య మానవుడిని వెనుకబడినతనము నించి, అభావగ్రస్థతనుండి రక్షించుటకు దాచివుంచిన సంపదలని ఖర్చుచేసినట్లయితే ఈ ప్రపంచపు రూపురేఖలు మారిపోయివుండేవి.

ప్రపంచములో ఎంత ధనసంపద వున్నదంటే, దానిని కలసి పంచుకొని అనుభవించగలిగితే, అందరూకూడా సుఖశాంతులతో వుండవచ్చును మరియు సంతోషముగా అన్నివిధముల సర్వతోముఖీప్రగతిని సాధించవచ్చును. కానీ అది విలాసాలకు, కూడబెట్టుటకు, అహంకార ప్రదర్శనకు మాత్రమే వుపయోగింపబడితే, ఆ సంపద నిరర్ధకమేగాక, అనర్థాలను సృష్టించు అవాంఛిత వాతావరణమును తయారుచేయునని తెలుసుకొనవలెను.

ఏనుగుపై అంకుశమును వుపయోగించకపోయినట్లయితే, అది పొలాలను, పంటరాశులను త్రొక్కుతూ, చెట్లను, చేమలను పెళ్ళగిస్తూ, గుడిసెలను నేలమట్టము చేస్తుంది. దాని అఘాతముల క్రిందికి ఏ ప్రాణివచ్చినా అది లెక్కచెయ్యదు. సంపద కూడా ఉన్మత్తగజము లాంటిది. దానిపై ఉదారత అనే అంకుశము అవసరము. ఒకవేళ తిన్నగా ప్రవహించే ప్రవాహమునకు అడ్డుపెట్టినట్లయితే దాని పరిణామము వరదల రూపంలో భయంకరంగా కనిపిస్తుంది.

ప్రస్తుత వాతావరణములో అన్నింటికంటే పెద్దదైన అనర్థము ఏమిటంటే ప్రతివొక్కడూ తను సంపాదించినదానిని,



వైభవమును తనకోసమే ఖర్చుచేయాలని కోరుకోవడము. ఆ స్వార్థపరత్వం కూడా విలాసము, అహంకారపూర్తి, ఆడంబరముల ప్రదర్శనలవరకు పరిమితమౌతున్నది. ఈ నడవడిక ఇలాగే కొనసాగితే రాబోయేరోజులలో దీని దుష్పరిణామము ఇప్పటికంటే అధిక భయంకర రూపములో చూడగలము. అనర్థములు ఒకదానినిమించి ఒకటిగా వెలికి వస్తూవుంటాయి. కడుపుకి ఒక హద్దు వుంటుంది, ఆకలి తీరిన తర్వాత కూడా అనావశ్యకంగా అధిక ఆహారమును భుజించినచో కడుపులో వికారము రాకుండా వుండదు. పైగా వాంతులు, విరోచనములు, కడుపునొప్పి వంటి అవాంఛనీయ పరిస్థితులుకూడా వుత్పన్నమౌతాయి. ఈ ముఖ్యవిషయమును అర్థము చేసుకుంటే ఒకే నీతి నిర్ధారించబడుతుంది. అదేమిటంటే నీతిపూర్వకంగా ఎంత సంపాదించినాగానీ దాని వుపయోగము సత్ప్రవృత్తిమార్గములో ముందుకు వెళ్ళేటందుకుమాత్రమే వినియోగించాలి.

శక్తి సూత్రములలో కేవలము డబ్బేగాదు, సమర్థత, యోగ్యత, శిక్ష, కుశలత మొదలగు యితర విభూతులుకూడా వస్తాయి. వాటినికూడా అపరిగ్రహులు, నీతిమంతులవలె పతనమును నిరోధించి ఔన్నత్యమును పెంచడంలో వినియోగించాలి.

భౌతికక్షేత్రముయొక్క త్రివిధ సంపదలని ప్రగతి మాధ్యమంగా చెప్పడము జరిగినది. **సమృద్ధి, సమర్థత మరియు నేర్పరితనముల ఆధారముగా వ్యక్తి లేక సమాజము యొక్క సౌభాగ్యము**

**అభినందించబడుతుంది.** వారిమీద నైతికత, సామాజికత మరియు సద్భావనల అంకుశము ఎంతవరకు వుంటుందో అంతవరకు సంధించివున్న ఆ విషయమై ఎట్టి వివాదము వుండదు. వ్యక్తి ఎంత సంపాదించినా గమనించు కోవాల్సిదేమిటంటే అందులో అనీతిగానీ, ఇతరుల తిండితిని సుఖపడాలనే భావనగానీ ఇమిడివున్నదా! అని ఆలోచించుకోవాలి. ఆ సంపాదనలకి నేనే యజమానిని అనే భావన రాకూడదు. ఇంకో గమనించవలసిన విషయము ఏమిటంటే మానవుడు సంఘజీవి. అతని ఆద్యంత ప్రగతి యితరుల సహయోగము ఆధారంగానే సంభవించినది. ఎవరివద్దనుండి పొందాడో వారికి తిరిగి యివ్వవలసిన అవసరము వున్నది, లేనిచో అది దొంగతనముగా భావించబడుతుంది. అప్పుడు అప్పు తీర్చుట, ప్రత్యుపకారము చేయుట లేక కృతజ్ఞతను తెలిపే మార్గము మూసుకుపోతుంది. ఇటువంటి దశలో ప్రపంచములో రెండే రెండు మిగులుతాయి. ఒకటి కృశించే వర్గము, రెండవది కృశింపజేసే వర్గము. అపుడు సహాయస్వభావము, కలసి పంచుకునే మనస్తత్త్వము మరియు సమానత్వములను నిర్మించుటకై యేర్పడిన సంస్థలు, వాటి నిర్వహణలు మిగలవు.

జీవితములో భావసంవేదనలు మరియు ఉదారపూరిత ఆలోచనలకు స్థానము లేకపోతే అరాచకత్వము ప్రబలుతుంది. అందులో సమర్థులు పీడించుట, అసమర్థులు పీడింపబడుట అనేవి నియమములుగా వుంటాయి. ఇటువంటి మత్స్యన్యాయమును కూడా కొనసాగిస్తే దేని కారణంగా మనిషి



దైవత్వమునకు ఉత్తరాధికారిగా మరియు ప్రాణిజగత్తులో సర్వోచ్ఛమహత్తునకు అధికారిగా చెప్పబడతాడో, ఆ శ్రేష్ఠతకి అవకాశము వుండదు. సంపాదించినవారే వాటిని అనుభవించాలి అనే నీతిని అనుసరిస్తే ఇంక ప్రపంచములో అమాయకులు, వికలాంగులు, అసమర్థులు మరియు మనోవికాసము లేనివారు జీవింపజాలరు. అటువంటి పరిస్థితిలో అర్థశాస్త్ర ప్రకారము బహుశ సగముమంది తమ జీవితాన్ని చాలించాలి. అపుడు ముసలివారు జీవించుటకై రక్షణ, సహకారములని అందించాలనే విషయాన్ని యే తర్కముపయోగించి సమర్థించగలరు? అలాంటపుడు ప్రపంచములో తోడేళ్ళ వలె ఒకరినొకరు చంపుకుతినే పరిస్థితి అన్నిచోట్లా కానవస్తుంది. అది ఎంతటి భీభత్సమునకు దారితీయునో కదా?

ఇంటిలో సమర్థులు సంపాదిస్తారు, దానితో ఇంటిల్లిపాది జీవిస్తారు. ఇది బాధ్యత, ఆనవాయితీ మరియు ఉదారతకూడా. అదే సరైన పంచుకోవడము, పుణ్యము, పరమార్థము అనికూడా చెప్పవచ్చు. మానవీయగరిమని అభినందించటానికి ఇంతకంటే తక్కువ ఉదాహరణలు చాలవు. సంపదల సార్థకత కూడా ఇందులోనే వున్నది. దానిని కలసిమెలసి అందరూ పాటించాలి. క్రిందపడినవారికి చేయూతనిచ్చి పైకిలేపి, వారిని ముందుకు నడిపించటానికి ఈ పద్ధతినే అలవరచుకోవాలి.

భారతీయ ధర్మాచరణలో గోగ్రాసము, దైనిక పంచయజ్ఞములు, ముసల్మానుల ధర్మములో జకాత్, సిక్కు

ధర్మములో కడా-ప్రసాదము లాంటి విధానములద్వారా ప్రతిదినమూ దానమును చేయు ఆనవాయితీ కలదు. సమయముకూడ ఒక సంపద, సాధనములను ఆస్తులనికూడా అంటారు. ఈ రెండూ ప్రతివొక్కరి దగ్గరా కొద్దోగొప్పో వుంటాయి. ఒకవేళ అదృష్టవంతులయితే చెప్పనవసరములేదు. కానీ సదా పనిలో మునిగివుండేవారు, అలసిపోయివుండేవారు కూడా తమకు కావలసిన సాధనాలను తగ్గించి పరమార్థ ప్రయోజనాలకై సంపదలోని ఒక భాగమును తప్పకుండా ప్రక్కనపెట్టాలి. ఇందులో స్వార్థపరత, లోభముతో వ్యవహరించుట మానవీయ ప్రతిష్ఠకు భంగము.

దానము చేయడమనేది ధర్మము, ఒక్కొక్కసారి అధర్మంకూడా. ఆయుధముతో పుణ్యకార్యము చేయవచ్చు. అలాగే పాపము కూడా. దానగుణమును గనుక భావసంవేదనల, నిర్మలమైన శ్రేష్ఠ ఆలోచనలకై వినియోగించితే, యుగధర్మ నిర్వహణ మరియు ఉజ్జ్వలభవిష్యత్తు నిర్మాణములో అట్టి సదాశయాన్ని వుపయోగించినట్లు అనుకోవచ్చును. లేకపోతే ధూర్తులద్వారా, మూర్ఖులు రాబోవురోజులలో ఏదోవిధంగా మోసగింపబడుట చూడటమేగాక అది ఒక పుణ్యకార్యముగా చిత్రీకరించెదరు. గుర్తుంచుకోవల్సినది ఉజ్జ్వల భవిష్యనిర్మాణ మహిమాన్విత ప్రాణాళిక. మనస్సులో, మస్తిష్కములో ఆదర్శవంతమైన భావసంవేదనలు పొంగిపొరలకపోతే సఫలత యేవిధంగాను సంభవము కాదు.



# 7. మనస్థితి మారితే పరిస్థితులు మారుతాయి

ప్రపంచములో చిరకాలంనుండి రెండు ప్రచండధారల మధ్య సంఘర్షణ జరుగుతూవస్తోంది. ఇందులో ఒక వర్గమువారి నమ్మకము, అవసరమైన సాధనములను అధికసంఖ్యలో చేకూర్చుటలోనే ఆనందము, ప్రగతి సంభవమని. దీనికి విపరీత దిశలో వున్న ఆలోచననాధార ఏమంటే 'మనస్థితియే పరిస్థితులకు జన్మదాత్రి' యని. దీని ఆధారంగానే సాధనాలను ఉపార్జించుట మరియు సత్ప్రయోజనములకొరకు సదుపయోగము చేయుట సంభవమౌతుంది. అలా జరుగకపోతే కోరిన వస్తువులు అవసరమైన పరిమాణములో వున్నప్పటికీ అభావము మరియు అసంతోషము మొలకెత్తుతుంది.

ఒక విచారధార ఏమిటంటే మనస్సుని సాధనతో అదుపులో వుంచుకోగలిగితే నిర్వహణకి కావల్సిన సాధనాల కొరత యేనాడూ కలుగదు. ఒకవేళ కలిగినా లేమితోపాటు సంయమము, సహానుభూతి, సంతోషము వంటి సద్గుణములు వున్నచో, వున్నంతలోనే సమర్థవంతంగా అవసరాలను తీర్చుకొనవచ్చును. అలాంటప్పుడు ఏ కొరత భరించరానిదిగా వుండదు. రెండవవర్గము యొక్క ఆలోచన యేమనగా ఎంత అధికంగా సాధనాలను సమకూర్చుకోగలిగితే అంత అధికంగా సుఖములను పొందవచ్చు. అప్పుడు ఎటువంటి లోటూవుండదు. సమర్థత మరియు సంపదలున్నప్పుడు దుర్బలులైనవారి సంపాదనని, అధికారములను హరించి మనసుకు నచ్చినట్లు జల్సా

చేయవచ్చు ననుకుంటారు.

ఇరువర్గాలవారికి వారివారి తర్కము, మరియు ప్రతిపాదనలకు ఆధారములు వున్నాయి. అలాగే వీరిరువుయొక్క ప్రయోగములుకూడా చిరకాలంనుండీ ఆచరణలో వుంటూ వున్నాయి. కానీ యెక్కువ శాతము ప్రజలు తమ వ్యక్తిగత అభిప్రాయములను ప్రామాణికముగా తయారుచేస్తూవస్తున్నారు. అందరికి సమ్మతమైన ఒకే ప్రామాణికతను కలసి ఆచరించే సదవకాశము కలుగలేదు. ఎవరి నమ్మకాలని వారు మొండిగా సమర్థించుకోవడంలో వారి మధ్య మనస్ఫర్థలు, పోట్లాటలు కూడా వస్తువుంటాయి. దానినే దేవదానవ సంగ్రామము అని పిలిచేవారు. భౌతికత్వమే ప్రధానమైనదని దానవగణము నమ్మకము. వారు భావనలను, భ్రాంతిగా నమ్మి, ప్రత్యక్షంగా కనిపించేదానినే ప్రామాణికంగా స్వీకరిస్తారు. దేవపక్షమువారు భావనలను ప్రధానంగా, పదార్థమును అప్రధానంగా భావిస్తారు. ఇవే భౌతికత మరియు ఆధ్యాత్మికతగా గణించబడుతుంది. హఠవాదము రెండు పక్షములవారిని తమతమ సిద్ధాంతాలపై పూర్తి నమ్మకము వుండవలసిందిగా ప్రేరేపిస్తుంది.

ఈ ద్వంద్వవైఖరిపై దేవగణము ఏదోవిధంగా సంతృప్తి చెంది కొంత హద్దువరకు మెలిగేది మరియు పరస్పరము కలవ గలిగేవారు. కానీ దానవగణము ఎల్లప్పుడూ పోట్లాటలలో మునిగివుండేది. వారు కేవలము దేవపక్షముతో కలహములేగాక అహంకారములను తృప్తిపొందించుకొనుటకు బలవంతంగా ఇతరుల సంపదలను చేజిక్కించుకోవాలనే ఆశతో, తమ



తోటివారితోకూడా తలపడవలసివచ్చినది. అనీతి ఆధారంగా సంపాదించిన ఉపలబ్ధి తమ వారినికూడా విశ్రాంతిగా కూర్చోనీయదు. కొల్లగొట్టినదానిలో యెక్కువ భాగమును పొందాలనే ప్రవృత్తి వారి మధ్య నిరంతర యుద్ధాలకి ప్రేరేపిస్తూనేవుంటుంది.

అవసరాలకి అనుగుణమైన సాధనాలు ఈ విశాల ప్రకృతి ఒడిలో అందరికి కాలసినంత పొందుపరచబడివుంటాయనే విషయాన్ని అర్థము చేసుకునివుంటే యెంతో బాగుండేది. అప్పుడు వాటిని అందరూ కలసి పంచుకునే ఆలోచనని యెందుకు అమలుపరచకూడదు? ఎందుకోకానీ దుర్బుద్ధి అటువంటి తెలివితేటలు కలవారి తలపైనే ఒకదానితరువాత ఒకటిగా నిరంతర ఆక్రమణలు చేనస్తావుంటుంది, ఫలితంగా అభావగ్రస్తులుగా భావించబడుతున్నవారితో పోలిస్తే సమర్థులు, సశక్తులే ఎక్కువగా నష్టపోతున్నారు. అంతేగాక వారు ఉన్మత్త గజముల వలె ఒకరితో ఒకరు పోట్లాడుకుంటూ తమ పరిసరప్రాంతములలో విస్తారమైన పచ్చదనాన్ని తొక్కి విరిచి పాడుచేస్తారు. పరిస్థితిని ఎలా తయారుచేస్తారంటే అందులో వారు స్వయంగా అపకీర్తిలో భాగము పంచుకొనుటయేగాక ఆత్మప్రతాడనల దావానలములో దహింపబడుటయేగాక వాతావరణాన్ని దుఃఖపూరితంగా తయారుచేస్తారు. తాము విశ్రాంతిగా కూర్చొనలేరు, వేరేవారిని కూర్చోనీయరు.

కలసి పంచుకుని తినేందుకు అవసరమైన సౌకర్యాలను సాధనములను ప్రకృతి ఎల్లప్పుడూ సమకూర్చుతూనే వుంటుంది.

మరియు భవిష్యత్తులో కూడా ప్రకృతి యొక్క ఈ విధానము మారదు. కానీ ప్రపంచములో వున్న అన్నింటిని తన చిన్నపాత్రలో ఇముడ్చుకునేందుకు అధికంగా ఆరాటపడే ఆ కోరికను ఏమి చేయాలి? అయినప్పటికి చంద్రుడు ఆకాశంనుండి దిగివచ్చి వారి బొమ్మరిల్లులో ఆడుతూ కూర్చొనుటకు యెపుడూ కూడా తయారుగా లేడు. మరియు భవిష్యత్తులో అలా చేయటానికి అంగీకరించడు. ఇటువంటి దశలో మూఢబాలుడు ఒక్కసారి తానే తికమకపడి, ఒక్కోసారి ఇంటిల్లిపాదినీ విసిగించి, ఒక్కోసారి ఆకాశాన్ని కాలితో తన్ని చంద్రుడిని నేలకరిపించటానికి రౌద్రాకారము దాల్చితే ఏమి చేయాలి?

దీనిని అర్థము చేసుకొనడము, అర్థమయ్యేటట్లు తెలియచెప్పటడముతప్ప ఇక యే విధానము పనిచేయదు అనే ఆలోచనావిధానము అలవరచుకుంటే, అప్పుడే అత్యధికంగా దుఃఖము, వ్యాకులతలతో కూడిన సమస్యలు కూడా చిటిక వేసినట్లుగా నిమిషములో తీరిపోతాయి. రంగుటద్దాలు ధరించినపుడు ప్రపంచమంతా అదే రంగుతో నిండి కానవస్తుంది, ఆ తికమకని ఒకవిధంగా ఎదుర్కొనవచ్చు, ఎలాగంటే అద్దాలు తీసివేసి యే వస్తువు ఎలా వున్నదో అలానే చూసి సంతోషించగలగాలి. మన శరీరము దగ్గరనుండి ప్రపంచంలో వ్యాపించివున్న అనేకానేక జీవరాశులు మరియు పదార్థముల వరకూ ప్రకృతియొక్క సువిస్తృత వైభవము కనపడుతుంది. ఇందులో కేవలము నిత్యజీవిత నిర్వహణకు కావలసిన వాటిమీద మనిషికి అధికారముంటుంది. అదికాక మిగిలినదంతా ఈ



సృష్టిలోని అన్యప్రాణులకు, జడచేతనల రూపములకు చెందినది. అందరూ తమతమ భాగస్వామ్యములను నిర్వర్తించి తమవంతు భాగముతోనే సంతృప్తిచెందినట్లయితే మంచి బాలురవలె అందరూ తమ తమ ఆశయాలతో ఆడుతూ-పాడుతూ నవ్వుతూ-నవ్విస్తూ వుండవచ్చును. ఎప్పుడైతే ఎదుటివారి హక్కులపై ఆక్రమణ చేసే దురహంకారమును చూపిస్తారో అప్పుడు పరస్పర సద్భావనలు కోల్పోవడమేగాక, దానితోపాటుగా యీ విద్రోహములకుగానూ సంరక్షకుల చెంపదెబ్బలు తినే అవకాశము కూడా వున్నది.

ఇటువంటిచెడిపోయిన సంతానముగా మనము ఉండ కూడదు. పిల్లలనుండి మనము సదా తెలివితేటలు, నీతినిజాయితీలు, బాధ్యతలు, ధైర్యములను ఆశిస్తాము, లభ్యమైనవాటిని న్యాయోచితముగా పంచడము, వితరణ, విభజన మరియు సదుపయోగము చేస్తారనే ఆశించడము జరుగుతుంది.

సభ్యత అనేది క్రమశిక్షణను పాటించుటలో వుంటుంది. మనము సదా నీతినిజాయితీలతో వుండాలి. ఇతరులపట్ల వుదారంగా వ్యవహరించాలి. ఇదే మానవ ప్రతిష్ఠతో జోడించబడిన సరైన వినమ్రతతో కూడిన శిష్టాచారము. లోకాచారములోని భాగంగా ఇంటిలోని పిల్లల, వృద్ధుల, అసమర్థుల ఏర్పాట్లు మొదట చేసి తరువాత స్థానము మనకు కావల్సినవాటికీ, కోరికలకు ఇవ్వాలి. ఎవరికైతే తమ కోరికలే సర్వస్వంగా అనిపిస్తాయో వారు ఉదారతను చూపుట అటుంచి దుష్టుల వలె

కాఠిన్యము చూపుటలో కూడా వెనుకాడరు. ఇలాంటివారికి ఇతరుల హక్కును హరించుటలో సిగ్గు, సంకోచము, భయము లాంటివి కలుగవు. ఇటువంటి జడత్వమును అలవరచుకొన్నవారికి మానవీయ గరిమయొక్క క్షేత్రములో అడుగిడే అవకాశము యెప్పుడూ దొరకదు.

ఈరోజులలో దైత్యుల❀ పలుకులే అన్నిరంగములలో పలుకుతున్నాయి. ప్రతీదానినీ తినడమేగాక కెలికి, సర్వనాశనము చేయు పిచ్చికూడా పట్టినది. సాధనముల పీకులాటలో పౌరాణిక 'సుందోపసుందుల' వలె ఒకరినొకరు చంపుకునే స్థితికి చేరారు.

ఒకవేళ గర్వించదగిన ఇటువంటి దృష్టికోణమును మార్చుకొన గలిగితే మరియు వెనుకబడినవారికి ప్రాముఖ్యతనిచ్చి వారి హక్కును వారికి స్వేచ్ఛాపూర్వకంగా తిరిగిచ్చివేయగలిగితే, మన ఈ ప్రపంచము ఎంతటి ఆనందంతో, సంపదలతో నిండివుండేదోకదా! ఆత్మానుశాసనమును పాటించి తప్పనిసరైన, అనివార్యమైన అవసరములనుమాత్రమే తీర్చుకొని కాలము గడిపితే, దాని ప్రభావము సార్వజనీనమౌతుంది. మానవుడు సత్ప్రవృత్తిసంవర్ధనలో తనవద్ద మిగిలిన ధనమును, సంపదలను వినియోగించే నిర్ణయమును తీసుకొనినట్లయితే, అలాంటి సృజనను సత్యయుగమనీ, స్వర్గతుల్యమనీ భావించుటకు యెవరూ అభ్యంతరము తెలుపరు.

---

❀ దైత్యులు (Giants) :
గొప్ప శక్తి గలవారు కానీ దానిని సదుపయోగము చేయరు.



## 8. పరివర్తనకు ఆధారములను వెతకాలి

స్వర్గము మరియు నరకముల గోడలు ఒకదానితో ఒకటి కలసివుంటాయి. ఇల్లు ఒక్కటే కానీ ఒక ద్వారమునుండి లోపలకు వెళితే దుర్గంధముతో నిండిన నరకమునకు చేరతాము, కానీ ఒకవేళ రెండవద్వారములోనుండి కనుక లోపలకు వెళ్ళగలిగితే స్వచ్ఛతతో అలంకరణతో మరియు సుగంధముతో నిండిన వాతావరణము కనిపిస్తుంది.

ఈనాడు మానవుడు పోట్లాడుకుంటూ, ఆక్రమించుకుంటూ, మ్రింగివేస్తూ మరియు కూడబెట్టుకునేందుకు సిద్ధపడుతున్నాడు. అప్పుడు అవే చేతులతో అనీతిజన్యమైన ఆత్మప్రతాడనను కూడా సహించవలసివస్తుంది. బయటినుండి పడే నిందలయొక్క దెబ్బలను సహించవచ్చు కానీ, అంతరాత్మ ఘోషను మాత్రము సహించడము చాలా కష్టమవుతుంది. అపెండిసైటిస్, గుండెపోటు వలన వచ్చే నొప్పి మనిషి ప్రాణాలమీదికి తీసుకువస్తుంది, దానికంటే కాలికి తగిలిన దెబ్బ చేతికి తగిలిన లాఠీ దెబ్బలు భరించలేనివేమీ కాదు.

మానవీయగరిమను కోల్పోయి, దేని మూలంగా సంతోషంతో గర్వించగలడో, ప్రసన్నతను వ్యక్తము చేయగలడో మరియు అందరిలో తలెత్తుకొని నడువగలడో అటువంటివి ఏమీ మానవుడు చేయలేడు. బయటినుండి వచ్చే వర్షానికి గొడుగుపట్టి

రక్షించుకోవచ్చు, కానీ లోపలనుండి చీత్కారము ఎదురైతే అప్పుడు ఎలా రక్షించుకోగలడు? పృథ్విపై నర-కీటకములు, నర-పశువులు మరియు నర-పిశాచములు కూడా భ్రమిస్తూ వుంటాయి. చూడటానికి వాటి ఆకృతికూడా మనిషిమాదిరే ఉంటుంది. అలవాట్లు స్వభావంగా మారిన ప్రకృతిని చూసిమాత్రమే తేడాను గమనించగలము. హేయమైన స్థాయిలో గణింపబడే పశు-పక్షులకు, ఎటువంటి పద్ధతులు వుండవు. గ్రద్దలు, కాకులు, నక్కలకు భార్య, కోడలు, కూతుళ్ళల మధ్య అంతరము తెలీదు మరియు రోడ్లకూడలిలో యౌనాచారము అనేది అనుపయుక్తమనీ తెలీదు. ఈ ప్రాణులకు మలమూత్ర విసర్జనకు ఎటువంటి సంకోచము వుండదు. అవి ఎవరి పొలమునైనా తినేస్తాయి. చిన్న జలజంతువులపట్ల కొంగలు ఎలాంటి దయను చూపక మ్రింగివేస్తాయి. ఇది ఒక విచిత్ర ప్రపంచము. దీనికి కొన్ని హద్దులున్నాయి, కానీ మానవుడు మాత్రము కొన్ని విశేష ఉపలబ్ధులతో జన్మించాడు. అతని గరిమ సృష్టిలో సర్వోచ్ఛముగా గుర్తించబడినది. ఇటువంటి స్థితిలో అతని భుజములపై కొన్ని విశిష్ఠ బాధ్యతలు పడతాయి. మరియు పాటించవలసిన ఖచ్చితమైన మర్యాదలను పాటించాలి మరియు వర్జనీయమైనవాటిలో క్రమశిక్షణ పాటించుట ఆవశ్యకము.

ఎవరి దగ్గరైనా కత్తి వుంది అంటే అర్థము అతను ఎక్కడైనా దానిని ప్రయోగించవచ్చా? అలాగే బుద్ధిమంతుడు



అనేదానికి తాత్పర్యము దీని సహాయముతో ప్రపంచములో సువ్యవస్థను నాశనము చేసిపడెయ్యడము కాదుకదా! అనీతిని వ్యాపింపజేయుటకు స్వేచ్ఛగా చరించడానికి ఎవ్వరికి లైసెన్స్ లభించలేదు. ఈ స్థాయిలో చాతుర్యాన్ని చూపించి ఆత్మ మరియు పరమాత్మల కళ్ళల్లో దుమ్ముకొట్టి, అహంకారముతో ఉన్మత్తుడై తన క్రియాకలాపాలతో వాతావరణమును ఉద్విగ్నంగా మరియు అనాచారములతో నింపడమనేది ప్రతిఫలము కారాదుకదా!

దృష్టిసారించి చూస్తే ఎటువైపు చూస్తే అటువైపు సమస్యలు, కష్టాలు, సిగ్గుపడవలసిన విషయములు, విపత్తులు, యుద్ధములు, విద్రోహములు మరియు సంకటముల కారుమేఘములు ఉద్భవిస్తూ కనపడతాయి. ఏ ప్రకృతి స్తన్యమును పానము చేశారో దేని ఒడిలో ఆటలలాడుకున్నామో ఆమె గొంతు పిసికివేయడానికి సిద్ధపడ్డాము అనేది చాలా ఆశ్చర్యకరమైన విషయము. ఎక్కడనుండి మనము అన్నము, జలము మరియు వనస్పతులను పొంది జీవనమును గడుపుతున్నామో, ఏ సంపదతోనైతే మనకు సహోదర సంబంధము వున్నదో, దానిని ఈవిధంగా నష్టము చేస్తూపోతే అర్ధభాగము శరీరము పక్షవాతముతో పీడింపబడినవిధంగా మన జీవితము కూడా స్థిరంగా వుండజాలదు. భూగర్భ త్రవ్వకాలు ఆమెను గొఁడ్రాలుగా మార్చివదలివేస్తున్నాయి. కార్ఖానాలనుండి వెలువడుతున్న మారకపదార్థములు జలాశయములలోని

సంపదలను నాశనముచేసి ఆ నీటిని త్రాగుటకు యోగ్యము కానివిధంగా తయారుచేస్తున్నాయి. ఆకాశము-వాయుమండలము ప్రదూషణతో, వికిరణముతో, కోలాహలముతో నిరంతరము నిండిపోతున్నది. దానితో పృథ్వియొక్క రక్షణ కవచము చిరిగిపోతున్నది మరియు పెరుగుతున్న ఉష్ణోగ్రతలవల్ల హిమప్రదేశాలు కరిగి సముద్రంలో వరదలు రావటానికి కారణమౌతున్నాయి. ఇందుమూలంగా మిగిలివున్న భూభాగముకూడా అధిక భాగము వరదలో కలసిపోవచ్చు.

తేలు గురించి విన్నదేమిటంటే దాని పిల్లలు తల్లి పొట్టను తిని, త్రాగి బయటకొస్తాయి. మనిషికూడా తేలుయొక్క పద్ధతిని పాటిస్తూ, ఏ ప్రకృతి మన జీవనధారణకు కారణమో దానిని సర్వనాశనము చేసేందుకు సిద్ధపడ్డాము. విసిగిపోయిన ప్రకృతి ఏవిధంగా బదులు తీర్చుకుంటుంది? అణు ఉపకరణములకు బదులు ప్రకృతే సర్వనాశనమును, మహాప్రళయమును దగ్గరకు తీసుకొచ్చి నిలబెడుతుందేమో? ఇదంతా ఆలోచించేందుకు కూడా ఎవ్వరికీ తీరిక లేదు.

మనిషిపట్ల మనిషి వ్యవహరించే తీరు నిరాశాజనకస్థితికి దిగజారింది. అతడు తన సత్తాను, మహత్తును, తమాషాలకు చిచ్చుబుడ్డిని మండించినట్లుగా వృధా చేస్తున్నాడు. అందుచేత తెలుస్తున్నదేమిటంటే ఈ శోభాయమానమైన పృథ్విపై వుండికూడా



అందరూ ప్రేత-పిశాచాలకు వలె ఒకరినొకరు నరుక్కుంటూ, ఒకరినొకరు తింటూ, తగులబెట్టుకునేందుకు సిద్ధపడ్డారు. దీని ఫలితంగా పరస్పర సహయోగము మాట అటుంచి, ఎటువంటి అవిశ్వాస వాతావరణములో వున్నామంటే ఎవరికివారు తమ నీడను చూచి కూడా భయపడుతున్నారు. విశ్వాసము, విశ్వాసఘాతుకము అనేవి ఒకదానితో ఒకటి కలిసే నడుస్తున్నాయి. అసంయమముతో కూడిన అతివాదము, శారీరక ఆరోగ్యమును మరియు మానసిక దూరదర్శితను నాశనము చేసింది. ధనము ఎంత ప్రాధాన్యత గల భూమిక పోషిస్తున్నదంటే దానిని పొందటానికి ఎవరు ఎవరికైనా ఎంత చెడైనా చేయవచ్చు. అయినా అది చిన్నదిగానే భావించబడుతోంది. ఇటువంటి అలవాటైన అనాచారముల మధ్య ఎవరైనా శరీరము, మస్తిష్కము, పరివారము, సమాజము స్వయంగా సమున్నతంగా వుంచుకోగలమనే ఆశనుకూడా వదిలివేయాలి, వదిలిందికూడా.

సమయము అత్యంత దురూహ్యమైనది అనేది అందరూ అర్థము చేసుకున్నారు కానీ ముందుకు పడుతున్న అడుగులు మానవీయ మహత్తునే కాదు, సత్తాను కూడా సమాప్తము చేసి తీరుతాయి అని అందరూ భావిస్తున్నారు. మనమందరమూ రాబోయేరోజులలో సామూహిక ఆత్మహత్యలు అనే వినాశకర ఆయోజనము ఏర్పాటు చేస్తామా?

పరిస్థితిని ఎలా మార్చాలి? దీనికి సంబంధించి రకరకాల

ఉత్పాదనలు, ఉపకరణాలు, నిర్ధారణల గురించి ఆలోచించాలి. వైజ్ఞానికులు, మనీషీలు, సత్తాధారులు, శక్తిధారులు తమతమ పద్ధతులలో ఆలోచిస్తున్నది ఏమంటే ప్రస్తుత అనర్థములను సుసంరచనలోకి మార్చాలంటేకనుక వీటిని తయారుచేయటానికి పెద్ద సాధనాలు, పెద్దపెద్ద ఆధారాలు నిలబెట్టవలసివుంటుంది. ఇటువంటి ప్రణాళిక గురించి రాబోయేరోజులలో వినవచ్చు, చెప్పబడుతుందికూడా. అధిక సాధనాసంపన్నులు ప్రపంచమును వినిర్మితము చేయుటకు, పెద్దవారిద్వారా కొన్ని అడుగులు వేయబడి, పెద్ద విధానాలు తయారుచేయబడుతున్నాయి. అయినా నిరాశ తొలగించబడుట లేదు. **ఎందుకంటే "మనస్థితియే పరిస్థితులకు జన్మదాత్రి"**. మానసికతను ఆదర్శవాదీ ఉత్కృష్టతతో కనుక కలపకపోతే స్థితి మార్చబడదు, చిక్కుముడి వీడదు. అంతేగాక విపత్తులు ఇంకా దగ్గరకొస్తాయి, ఇంకా రౌద్రరూపమును ధరిస్తూ.ఈ సమస్యలకు సమాధానము ఈరోజుకానీ, లేక వెయ్యి సంవత్సరముల తరువాత లభించవచ్చు.కానీ కేవలము ఒకే ఉపాయంతో సంభవమౌతుంది, అదేమిటంటే మనఃస్థితిలో వ్యాపించిన అవాంఛనీయతలను పూర్తిగా బయటకు నెట్టివేయాలి మరియు ఎటువంటి శక్తివంతమైన చింతన వృద్ధిపొందించుకోవాలంటే దానితో ఈరోజున్న తలక్రిందుల ప్రవాహమును తమ ప్రచండశక్తి సహాయంతో సరిచేయవచ్చు.

మనఃస్థితి మారితే, పరిస్థితులు మారుతాయి

మనఃస్థితి మారితే, పరిస్థితులు మారుతాయి

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 12

# మనఃస్థితి మారితే పరిస్థితులు మారుతాయి


అక్షరకూర్పు : శ్రీమతి రాజ్యలక్ష్మి, శ్రీమతి లక్ష్మిగోపాల్

డిజైన్ : వై.హెచ్.ఎస్.ప్రసాద్,

ప్రకాశకులు : హిందీ: **యుగనిర్మాణయోజన, గాయత్రీ తపోభూమి, మథుర**

ముద్రణ మరియు ప్రతులకు :

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com


## క్రాంతిధర్మీ సాహిత్యము యొక్క 20 పుస్తకములు

1. ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్జ్వలభవిష్యత్ - 1 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్1)
2. ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్జ్వలభవిష్యత్ - 2 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్2)
3. యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్1)
4. యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 2 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్2)
5. సత్యయుగ పునరాగమనము (సత్‌యుగ్ కీ వాపసీ)
6. పరివర్తన యొక్క గొప్ప క్షణములు (పరివర్తన్ కే మహాన్ క్షణ్)
7. జీవన సాధన యొక్క స్వర్ణిమసూత్రములు (జీవన్ సాధనాకే స్వర్ణిమ్ సూత్ర్)
8. ప్రతిభల కొరకు మహాకాలుని ఆహ్వానము (మహాకాల్ కా ప్రతిభావోం కా ఆమంత్రణ్)
9. ప్రజ్ఞావతారము యొక్క విస్తారప్రక్రియ (ప్రజ్ఞావతార్ కీ విస్తార్ ప్రక్రియా)
10. నవసృజనము కొరకు మహాకాలుని ఏర్పాట్లు (నవసృజన్ కే నిమిత్త్ మహాకాల్ కీ తైయారీ)
11. నేటి సమస్యలకు రేపటి సమాధానము (సమస్యాయే ఆజ్ కీ సమాధాన్ కల్ కీ)
12. మనఃస్థితి మారితే పరిస్థితులు మారతాయి (మనఃస్థితి బదలే తో పరిస్థితి బదలే)
13. ప్రఖరప్రజ్ఞ - స్రష్ట యొక్క పరమ అనుగ్రహము (స్రష్టా కా పరమ్ ప్రసాద్ ప్రఖర్ ప్రజ్ఞా)
14. ఆద్యశక్తి గాయత్రి యొక్క సమర్థసాధన (ఆద్యశక్తి గాయత్రీ కీ సమర్థ్ సాధనా)
15. శిక్షే కాదు విద్య కూడా (శిక్షా హీ నహీ విద్యా భీ)
16. సంజీవనీ విద్య యొక్క విస్తరణ (సంజీవనీ విద్యా కా విస్తార్)
17. భావసంవేదనల గంగోత్రి (భావ్ సంవేదనాఓం కీ గంగోత్రీ)
18. మహిళా జాగృతి అభియానము (మహిలా జాగృతి అభియాన్)
19. జీవన దేవతా సాధన - ఆరాధన (జీవన్ దేవతా కీ సాధనా - ఆరాధనా)
20. సమయదానమే యుగధర్మము (సమయదాన్ హీ యుగ్ ధర్మ్)